సాక్షి 24/7

వరంగల్ అర్బన్

మంగళవారం 2-1-2018



- వివరాలు 16లో▸



• 'న్యూ' రద్దీ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. ఈ ఏడాది తమకు కలిసి రావాలని.. సల్లంగ సూడాలని ఇష్టదేవతలను భక్తులు వేడుకున్నారు. హన్మకొండలోని వేయిస్తంభాల ఆలయంలో భక్తుల రద్దీని ఈ దృశ్యాల్లో చూడవచ్చు.

ప్రజావైద్యుడు ఇక లేరు..


- కేన్సర్‌తో విశ్వనాథరావు అకాల మరణం
- అమెరికాలో చికిత్స పొందుతూ కన్నుమూత
- కాజీపేటలో విషాదఛాయలు
- విద్యావ్యాప్తికి ఎనలేని కృషి

- 10లో▸



24/7

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా షురూ



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

జిల్లా పేరు	కనెక్షన్లు
వరంగల్ అర్బన్	2,601
రూరల్	85,640
జయశంకర్	51,697
మానుకోట	67,385
జనగామ	85,897
మొత్తం	2,93,220

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2.93 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- ఆనందంలో రైతులు
- సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం
- రోజుకు పెరిగిన మూడు మిలియన్ యూనిట్ల కరెంట్ వినియోగం

సాక్షి, వరంగల్ రూరల్:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఇక నుంచి త్రీ ఫేజ్ కరెంట్ నిరంతరంగా అందించడానికి అవసరమైన చర్యలను అధికారులు చేపట్టారు. వ్యవసాయ విద్యుత్ - మిగతా 2లో▸

గులాబీలో ఖ్యానం

తప్పని పోరు

- ఫలించని ఎమ్మెల్యే వినయ్ యత్నాలు
- ఏకగ్రీవంలో విఫలం
- 44వ డివిజన్ బరిలో బీజేపీ సైతం పోటీ
- ఆసక్తికరంగా 'పశ్చిమ' రాజకీయాలు





సరిత



సంతోష్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, వరంగల్

వరంగల్ మహానగరపాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని 44వ డివిజన్ ఉప ఎన్నిక పశ్చిమ నియోజకవర్గంలో కొత్త రాజకీయాలకు తెరలేపింది. ఏకగ్రీవానికి ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో పోలింగ్‌కు దారితీసింది. టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ నెల 9న పోలింగ్ నిర్వహించేందుకు అధికారిక యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఎమ్మెల్యే వినయ్ ఆశించిన స్థాయిలో చొరవ తీసుకోకపోవడం వల్లే ఉప ఎన్నిక పోలింగ్ అనివార్యమైందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీపరంగా ఆలోచించకుండా, వ్యక్తిగత రాజకీయ కోణంలో చేసిన ఆలోచనే ఇందుకు కారణమని తెలుస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా ఏడాది గడువు ఉన్న నేపథ్యంలో డివిజన్ ఉప ఎన్నికలో గెలిచి టీఆర్ఎస్‌కు ఎదురులేదని చాటిచెప్పడమే ఎమ్మెల్యే వ్యూహంగా ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఇది పార్టీకి - మిగతా 2లో▸



మురళి హత్య, అతడి కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉప ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని ప్రతిపక్ష పార్టీలను ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కోరారు. ఇది ఫలించకపోవడంతో అనిసెట్టి మురళి భార్య సరితతో ఇదే రకమైన విజ్ఞప్తి చేయించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పోటీ నుంచి తప్పుకుంది. బీజేపీ మాత్రం బరిలో నిలవడమే కాకుండా ప్రచారం మొదలు పెట్టింది. ఉప ఎన్నిక ఏకగ్రీవంపై వినయ్ భాస్కర్ సరైన తీరుగా స్పందించకపోవడం వల్లే పోటీలో నిలిచామని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

కాజీపేటలో రైల్వే రన్నింగ్ స్టాఫ్ నిరసన



నిరసన తెలుపుతున్న సిబ్బంది

కాజీపేట: కాజీపేట రైల్వే రన్నింగ్ స్టాఫ్ కార్యాలయం ఎదుట సోమవారం ఏఐఆర్‌ఎఫ్, మజ్దూర్ యూనియన్ లోకో రన్నింగ్ బ్రాంచి ఆధ్వర్యంలో రన్నింగ్ స్టాఫ్ సిబ్బంది నిరసన తెలిపి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకో పైలెట్లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు, గార్డులు హాజరై తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.సాయికుమార్, పి.వెంకటేశ్వర్లు, ఎన్.హరినాథ్, పి.ప్రభాకర్, సారయ్య,ఎ.సాంబశివుడు,ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

24/7 వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా షురూ

▶మొదటిపేజీ తరువాయి

మోటార్లకు అమర్చిన ఆటో స్టార్టర్లను తొలగించేందుకు అవగాహన కల్పించగా.. కొందరు రైతులు ఇప్పటికే తొలగించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను సోమవారం నుంచి ప్రారంభం కావడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు.

సాగు విస్తీర్ణం 14,36,215 ఎకరాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14,36,215 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగవుతున్నాయి. వరంగల్ రూరల్‌లో 3,11,693, వరంగల్ అర్బన్‌లో 1,66,455, మహబూబాబాద్‌లో 2,84,877, జనగామ 3,24,530, జయశంకర్ భూపాలపల్లిలో 3,48,660 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 2.93లక్షలు ఉన్నాయి.

కరెంట్ కష్టాలకు చెక్

గతంలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్ని కావు.. ప్రతి రైతు కరెంట్ కోసం రాత్రింబవళ్లు వ్యవసాయ బావుల వద్దే పడిగాపులు కాసేవాళ్లు. వచ్చిపోయే కరెంట్ కోసం ఎదురుచూసి విద్యుత్ ప్రమాదాలకు గురయ్యారు. మరి కొందరు మనస్థాపంతో తనువులు చాలించిన సంఘటనలు సైతం ఉన్నాయి. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా కరెంటు మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలిపోవడం సాధారణంగా మారాయి. ఈ కరెంట్ కష్టాలపై రైతులు ఆందోళనలు సైతం చేపట్టారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు. దీంతో కరెంట్ కష్టాలకు చెక్ పెట్టినట్లు అయింది.

మూడు మిలియన్ యూనిట్ల భారం

వ్యవసాయానికి ప్రతీ రోజు 24గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించడంతో కరెంట్ వినియోగం పెరిగింది. ఇదివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రోజుకు 11 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అయ్యేది. ప్రస్తుతం 14 మిలియన్ యూనిట్లకు చేరింది. మూడు మిలియన్ యూనిట్ల అధికంగా వాడకం అవుతోంది.

రూ.250 కోట్లతో..

వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం రూ.250కోట్లు ఖర్చు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 59 కొత్త సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. అలాగే 33,11 కేవీ కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. వివిధ మరమ్మతులు సైతం చేపట్టారు.

సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్విహించి సంబరాలు జరుపుకున్నారు.

స్టార్టర్లు తొలగించాలి

వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు గతంలో ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను రైతులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. ఈ విషయమై అవగాహన సదస్సులు నిర్వహించాం. 24గంటల విద్యుత్ సరఫరా సైతం ప్రారంభించాం. నిరంతరం విద్యుత్ వల్ల ఆటో స్టార్టర్లతో బోరు బావులలో నీరు లేకుండా పోతుంది. వెంటనే స్టార్టర్లను తొలగించాలి.


– శివరాం, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ, వరంగల్

పింఛన్ డబ్బుల్లేవ్!

- కొద్దిరోజుల క్రితమే జమచేసిన ప్రభుత్వం
- నగదు లేక పంపిణీ చేయని పోస్టాఫీస్‌లు, బ్యాంకులు
- నగదు లేదంటూ పోస్టాఫీస్‌ల ఎదుట బోర్డులు
- తిరిగిపోతున్న 'ఆసరా' పింఛన్‌దారులు
- నగదు కొరత వల్లే అంటున్న బ్యాంకర్లు

మళ్లీ నగదు కొరత వచ్చింది. బ్యాంకుల్లో కొంతే నగదు ఉంది. పోస్టాఫీస్‌లకు నగదు చేరలేదు. దీంతో పోస్టాఫీస్‌ల పరిధిలోని 'ఆసరా' పింఛన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగదు లేక పోవడం వల్ల డబ్బులు ఇవ్వలేకపోతున్నామంటూ పోస్టాఫీస్‌ల ఎదుట ఏర్పాటు చేసిన బోర్డులను చూసి తిరిగి వెళ్తున్నారు. ఈ కారణంగా నవంబర్ పింఛన్ డబ్బులు డిసెంబర్ నెల పూర్తయినా అందలేదు.





కురవి పోస్టాఫీస్ ఎదుట డబ్బులు లేవని పెట్టిన బోర్డు

సాక్షి, మహబూబాబాద్/కురవి: నగదు కొరత వల్ల 'ఆసరా' పింఛన్‌దారులకు డబ్బులు అందడంలేదు. దీంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు బ్యాంకులు, పోస్టాఫీస్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. లబ్ధిదారులకు సమాధానం చెప్పలేక నగదు లేక పోవడం వల్లే ఇవ్వలేకపోతున్నామని బోర్డులు పెట్టారు. మహబూబాబాద్ జిల్లాలో నెలనెలా 1,02,760 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, గీత, నేత కార్మికులకు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు రూ.14కోట్ల పైచిలుకు సొమ్మును ఆసరా పింఛన్లు అందిస్తున్నారు. నవంబరు నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులను ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసింది. అయితే అవసరమైన నగదును ఎస్‌బీఐ ప్రధాన శాఖ నుంచి జిల్లాల బ్యాంకులకు, అక్కడి నుంచి పోస్టాఫీసుకు పంపాలి. కానీ నగదు కొరత వల్ల బ్యాంకులు పోస్టాఫీస్‌లకు సర్దుబాటు చేయడంలేదు. దీంతో డబ్బుల్లేక పోస్టాఫీసుల్లో ఆసరా పింఛన్లు పంపిణీ చేయడం లేదంటూ బోర్డులు పెడుతున్నారు. బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. దీంతో పింఛన్‌దారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొన్ని చోట్ల సమాధానం చెప్పేవారు లేక పడిగాపులు కాస్తున్నారు.

అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి

ఆసరా పింఛన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా నగదు కొరత కారణంగా పంపిణీ చేయడం లేదు. దీంతో ఆసరా పింఛన్‌దారులు నిత్యం బ్యాంకులు, పోస్టాఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు. నాలుగైదు రోజులు తిప్పుకొని బ్యాంకుల్లో ఇస్తున్నట్టు సమాచారం. బ్యాంకులు పోస్టాఫీసులకు నగదు సర్దుబాటు చేయకపోవడంతో పోస్టాఫీసుల్లో ఇవ్వడం లేదని పోస్టల్ అధికారులు చెబుతున్నారు.

అంతటా నగదు కొరతే..

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచే నగదు కొరత ఉందని, అందుకే బ్యాంకులకు అవసరమైన నగదు సరఫరా కాలేదని బ్యాంకర్లు చెబుతున్నారు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు.

నగదు కొరత వల్లే పింఛన్ సొమ్మే కాదు.. సాధారణ ఖాతాదారులకు సైతం నగదు తగ్గించి ఇస్తున్నామని చెబుతున్నారు. రిజర్వు బ్యాంకు ఇండియా నుంచే నగదు కొరత ఉందని, అందుకే బ్యాంకులకే నగదు సరఫరా లేదని చెబుతున్నారు. ఎఫ్‌ఆర్‌డీఐ (ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్) బిల్లుపై ఉన్న అపోహలతో జనం బ్యాంకుల్లో డబ్బు జమ చేయడం లేదని, డబ్బులున్న వారు కూడా డ్రా చేస్తుండడంతో నగదు కొరత ఏర్పడుతోందని ఓ బ్యాంకు మేనేజర్ తెలిపారు.

పది రోజులుగా తిరుగుతున్నా..



పింఛన్ కోసం పది రోజులుగా పోస్టాఫీస్ చుట్టూ తిరిగిపోతున్నా. రోజూ రేపు, మాపు అని చెబుతున్నారు. డబ్బుల్లేకే ఇవ్వడం లేదని అంటుండ్రు. అధికారులను అడిగినా ఏం జెప్తలేరు.

– బండి సత్యనారాయణ, డోర్నకల్

డబ్బుల్లేకే ఇవ్వడం లేదట!



అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నా. పోస్టాఫీస్‌కు రావాలంటే వశమైతలేదు. అయినా డబ్బులు అవసరం ఉన్నాయని వస్తే.. లేవు.. తర్వాత రమ్మని చెప్పిండ్రు.

– ఎండీ.సుల్తాన్‌బీ, డోర్నకల్

తప్పని పోరు

▶మొదటిపేజీ తరువాయి

మేలు చేసే పరిణామం కాదని గులాబీ శ్రేణులు అంటున్నాయి. టీఆర్‌ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధి మరణిస్తే వారి కుటుంబ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు ప్రయత్నిస్తే శ్రేణుల్లో మనోధైర్యం పెరిగేదని చెబుతున్నారు. ఉప ఎన్నిక ఏకగ్రీవమైతే ద్వితీయ శ్రేణి నేతలకు పార్టీ పరంగా భరోసా ఉండేదని, పోలింగ్ జరుగుతుండడంతో ఇది లేకుండా పోయిందని వాపోతున్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత వ్యూహం వల్లే ఇలా జరిగిందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఏకగ్రీవం కోసం సరైన సమయంలో స్పందించలేదని, ఇది ఉద్దేశపూర్వకంగానే జరిగిందని గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

ఫలించని ఎమ్మెల్యే వినయ్ యత్నాలు


44వ డివిజన్ నుంచి ప్రాతినిథ్యం వహించిన అనిశెట్టి మురళీ మనోహర్ గత ఏడాది జూలైలో దారుణహత్యకు గురయ్యారు. దీంతో ఈ డివిజన్‌కు ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ 2017 డిసెంబరు 19న జారీ అయ్యింది. ఉప ఎన్నిక ఏకగ్రీవంపై అధికార పార్టీ నుంచి ఎలాంటి విజ్ఞప్తులు, ప్రతిపాదనలు రాకపోవడంతో మిగిలిన పార్టీలు బరిలో ఉండాలని భావించాయి. కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ సైతం ఎన్నికల బరిలో ఉంటామని ప్రకటించాయి. కాంగ్రెస్ నేతలు ఏకంగా ప్రచారం మొదలుపెట్టారు. అన్ని పార్టీలు పోటీలోకి ఏర్పాట్లు చేసుకోవడంతో టీఆర్‌ఎస్ అధిష్టానం నుంచి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌పై ఒత్తిడి వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అప్పుడు రంగంలోకి దిగారు. మురళి హత్య, అతడి కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉప ఎన్నిక ఏకగ్రీవం కోసం సహకరించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఇది ఫలించకపోవడంతో అనిశెట్టి మురళి భార్య సరితతో ఇదే రకమైన విజ్ఞప్తి చేయించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పోటీ నుంచి తప్పుకుంది. అయితే.. ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ నుంచి సరైన తీరుగా ప్రతిపాదన రాకపోవడంతో బీజేపీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. నామినేషన్ల ఉపసంహరణ గడువు అనంతరం టీఆర్ఎస్ అభ్యర్థిగా అనిశెట్టి మురళి భార్య సరిత, బీజేపీ అభ్యర్థిగా కొలను సంతోష్‌రెడ్డి బరిలోఉన్నారు. ఉప ఎన్నిక ఏకగ్రీవంపై సరైన తీరుగా స్పందించకపోవడం వల్లే పోటీలో నిలిచామని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పార్టీ అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డి ఇప్పటికే ప్రచారం మొదలుపెట్టారు. 2013లో జరిగిన జీహెచ్ఎంసీ సాధారణ ఎన్నికలో కొలను సంతోష్‌రెడ్డి ఇదే డివిజన్‌లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

9న ఉప ఎన్నిక పోలింగ్



గ్రేటర్ వరంగల్ పరిధిలో 44వ డివిజన్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు చేశాం. ఉప ఎన్నిక కోసం ఆరుగురు నామినేషన్ దాఖాలు చేశారు. వీరిలో నలుగురు స్వతంత్రులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు బరిలో నిలిచారు. 9న పోలింగ్ జరుగుతుంది. 11న ఫలితాలు వెల్లడిస్తాం.

– రిటర్నింగ్ అధికారి కరుణాకర్



ముగ్గువేస్తున్న సంధ్యారాణి(ఎడమవైపు మహిళ)

ఆకట్టుకున్న 'పద్మావతి' ముగ్గు

పరకాల: మహిళల ఆత్మగౌరవం కాపాడలంటూ పరకాల పట్టణంలో యెల్లంకి శోభారాణి వేసిన పద్మావతి సినిమా ముగ్గు పలువురిని ఆకట్టుకుంది. కొత్త సంవత్సరం ఏదో ఒక సందేశాత్మమైన ముగ్గుతో శోభారాణి ఆకట్టుకుంటారు. గత ఏడాది పాకిస్థాన్‌పై భారత జవాన్‌లు సర్జికల్ దాడి చేసి జాతి గర్వించేలా చేశారంటూ ముగ్గు వేశారు. ఈ ఏడాది మరో ప్రత్యేకతను చాటుకున్నారు. 'పద్మావతి' సినిమా రిలీజ్ కాకముందే చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. మహిళలు, బాలికలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ దేశవ్యాప్తంగా జరిగిన ఘటనల వివరాల పత్రిక ల కథనాలను సేకరించి.. వాటిని రెండు చేతులు జోడిస్తూ ఉన్న పద్మావతి బొమ్మ చుట్టూ ప్రదర్శించారు.

నరకయాతన..

పొలుసులుగా మారిన రాంచరణ్ చర్మం





తల్లితో రాంచరణ్

అందరితో ఆడుతూ పాడాల్సిన ఓ బాలుడు ప్రతిరోజు నరకం అనుభవిస్తున్నాడు. జన్యు లోపం అతడికి శాపమైంది. పొలుసుల చర్మం, దురదతో బాధపడుతున్నాడు. వైద్య పరిభాషలో ఈ వ్యాధిని ఇక్తియోసిస్ వల్గారిస్ అని అంటారు. అనేక ఆస్పత్రుల చుట్టూ తిరిగినా జబ్బు నయం కాలేదు. వైద్యం చేయించలేని స్థితిలో బాలుడి తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.

- దంతాలపల్లి(డోర్నకల్)

పొలుసుల చర్మంతో బాధపడుతున్న బాలుడు

కన్నీటి గాథ

- జన్యు లోపంతో 'ఇక్తియోసిస్ వల్గారిస్' సంక్రమణ
- మెరుగైన చికిత్సతో కొంత నయమయ్యే అవకాశం
- ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబం
- దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రుల వేడుకోలు



దంతాలపల్లి మండల కేంద్రంలోని కక్కెర్ల మల్లయ్య, నిర్మల దంపతుల కుమారుడు రాంచరణ్ స్థానిక మండల పరిషత్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. కాగా, రాంచరణ్ పుట్టుకతోనే జన్యు సంబంధమైన వ్యాధితో బాధపడుతున్నాడు. చర్మం పొలుసులుగా మారి, దురదతో నిత్యం నరకాన్ని అనుభవిస్తున్నాడు. రాంచరణ్ వయస్సు ఇప్పుడు పదేళ్లు. తల్లిదండ్రులు పదేళ్లుగా ఆస్పత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు.

పేదరికంలో మగ్గుతున్న కుటుంబం

రాంచరణ్‌ది పేద కుటుంబం. తండ్రి గీత కార్మికుడు, తల్లి రోజూ కూలి పని చేస్తుంది. బాలుడికి తల్లిదండ్రులు ఖమ్మం, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లోని ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. జన్యు సంబంధ వ్యాధి ఉందని, ఒకవేళ చర్మ వ్యాధి నిపుణులను సంప్రదిస్తే మెరుగైన వైద్యంతో కొంత నయమయ్యే అవకాశం ఉందని డాక్టర్లు తెలిపారు. డబ్బులు చెల్లించి మెరుగైన వైద్యం చేయించే ఆర్థిక స్థోమత వారికి లేదు. ఇప్పటివరకు వైద్యానికి రూ.10 లక్షలు ఖర్చు చేశారు. చికిత్స కోసం రూ.5 లక్షల వరకు ఖర్చవుతాయని డాక్టర్లు చెప్పారు.

ఆర్థిక సాయం చేసేవారు
9490899551 నంబర్‌ను సంప్రదించవచ్చు.

కొడుకును చూడలేకపోతున్నం



తోటి పిల్లలు ఆడుకుంట ఉంటే మావోడు చర్మం బాగాలేక దురదతో ఇబ్బంది పడుతడు. చర్మం అంతా పాములెక్క అయి ఉంది. పుట్టినప్పటి నుంచి అన్ని ఆస్పత్రులు తిప్పినం. అయినా బాగుకాలే. డాక్టర్లు అదేదో పుట్టినప్పటి నుంచి ఉండే వ్యాధి అని చెప్పిండ్రు. పెద్ద డాక్టర్ల దగ్గర చూపెట్టాలని వాళ్లకు చూపెడితే కొంత నయం అయితదన్నరు. మేము కూలి చేసుకునేటోళ్లం. మాదగ్గర అంత డబ్బు లేదు. మా కొడుక్కి వైద్యం చేయించడానికి దాతలు ముందుకు రావాలి. **– నిర్మల, రాంచరణ్ తల్లి**

ఇది ఇక్తియోసిస్ వల్గారిస్ వ్యాధి



బాలుడు రాంచరణ్‌కు సోకిన వ్యాధిని వైద్య పరి భాషలో ఇక్తియోసిస్ వల్గారిస్ అంటారు. అంటే జన్యుపరంగా చర్మానికి వచ్చిన వ్యాధి. దీని వలన చర్మం పొలుసులుగా మారి దురద వస్తుంది. దాదాపు ఇది పూర్తిగా నయం అయ్యే అవకాశాలు తక్కువ. చర్మ వ్యాధి నిపుణులను సంప్రదించి మెరుగైన వైద్యం చేయిస్తే ఫలితం కనుడవచ్చు.

– డాక్టర్ అక్షయ్‌కుమార్, దంతాలపల్లి

CRIME CORNER

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కమలాపూర్(హుజూరాబాద్): వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి రాజయ్య (50) ఆర్థిక ఇబ్బందులు తాళలేక క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై పి.నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే రాజయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అసలే ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న రాజయ్య ఏడాది క్రితం తన కూతురికి పెళ్లి చేయడంతో అప్పులు ఎక్కువయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడంతో మద్యానికి బానిసయ్యాడు.దీంతో మనస్థాపం చెంది డిసెంబర్ 31న ఆదివారం రాత్రి క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం రాజయ్యను 108 ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పింఛన్ కోసం వెళ్తూ...

మురుగు కాల్వలో పడి వృద్ధుడి మృతి



రామయ్య (ఫైల్)

శాయంపేట(భూపాలపల్లి): పింఛన్ కోసం వెళ్తున్న ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో జారిపడి మృతి చెందిన సంఘటన శాయంపేటలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం శాయంపేటకు చెందిన గంగుల రామయ్య(75)కు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నాడు. ఐదేళ్ల క్రితం మృతుడి భార్య సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ క్రమంలో డిసెంబర్‌కు సంబంధించిన ఆసరా పింఛన్ కోసం నిత్యం పోస్టాఫీసు కార్యాలయం చుట్టు తిరుగుతున్నాడు. స్థానిక గ్రామపంచాయతీలో పింఛన్లు ఇస్తున్నట్లు తెలుసుకున్న రామయ్య తీసుకునేందుకు బయలుదేరాడు. ఈ క్రమంలో సామల ఉప్పలయ్య ఇంటి సమీపంలోని మురుగు కాల్వ దాటే క్రమంలో ప్రమాదవశాత్తు జారి అందులో పడిపోయాడు. దీంతో రామయ్యకు తీవ్రగాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి సోదరి, బావమరిదికి సమాచారం అందించినట్లు తెలిపారు.

డబ్బులు ఇవ్వలేదని విద్యార్థిని ఆత్మహత్య



శిరీష (ఫైల్)

రాయపర్తి(పాలకుర్తి): బర్త్‌డే సంబురాలు తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వలేదని ఓ విద్యార్థిని పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీధర్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుగులోతు యాకూబ్, కైక కుమార్తె గుగులోతు శిరీష (12) వర్ధన్నపేటలోని ఎస్టీ హాస్టల్‌లో ఉంటూ ఏడో తరగతి చదువుతోంది. ఈనెల 3న శిరీష పుట్టినరోజు కావడంతో సంబురాలు హాస్టల్‌లో చేసుకుంటానని సోమవారం ఇంటికి చేరుకొని తల్లిదండ్రులను డబ్బులు అడిగింది. మనది పేద కుటుంబం అన్ని డబ్బులు లేవని తెలుపడంతో ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ సాయంత్రం మృతి చెందింది. తల్లి కైక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ రోటోవేటర్ బోల్తా..యువకుడి మృతి



బోల్తాపడిన ట్రాక్టర్ రోటోవేటర్



వినయ్ కుమార్ మృతదేహం

ధర్మసాగర్(స్టేషన్‌ఘన్‌పూర్): ట్రాక్టర్ రోటోవేటర్ బోల్తా పడిన ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన ధర్మసాగర్ మండలం కరుణపురంలో సోమవారం చోటు చేసుకుంది. ధర్మసాగర్ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కరుణపురం గ్రామానికి చెందిన మోర్తాల వినయ్‌కుమార్ (24) ట్రాక్టర్ రోటోవేటర్‌తో సింగసానికుంట సమీపంలోని పొలంను దున్నిన అనంతరం కుంటకట్టపై తిరిగి వస్తుండగా అదుపుతప్పి కిందపడిపోయింది. ఈ ఘటనలో వినయ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి ఎస్సై విజయ్‌రాంకుమార్ వచ్చి పరిశీలించాడు. మృతుడు అవివాహితుడు కాగా తల్లిదండ్రులు లక్ష్మి, రవీందర్‌రెడ్డి ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాదన

రజకపోరు మహాగర్జన సభను విజయవంతం చేయాలి

వరంగల్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి చేపట్టిన పాద యాత్ర ముగింపు సందర్భంగా ఈ నెల 7వ తేదీన హైదారాబాద్ నిజాం కళాశాల గ్రౌండ్‌లో జరిగే రజకపోరు మహాగర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చాపర్తి కుమారస్వామి పిలుపు నిచ్చారు. సోమవారం 29వ డివిజన్‌లోని పోశమ్మ గుడి అవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో, 3రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాలో ఉండడం వల్ల అభివృద్ధి చెందార న్నారు. అదే తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల్లో వెనుకబడే ఉన్నారని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాల్వల చంద్రమౌళి, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, మొగిళి, గణేష్, నరేష్, కోటి, జగదీశ్వర్, దేవేందర్ పాల్గొన్నారు.

పాడి-పంట

చలికాలంలో కోళ్లకు రోగాలు

నివారణతోనే లాభాలు

చెన్నారావుపేట(నర్సంపేట): కోళ్ల పరిశ్రమల్లో లాభాలు గడించాలంటే వాటికి వచ్చే వ్యాధులను గుర్తించి నివారణ చర్యలు చేపడితేనే అధిక లాభాలు పొందవచ్చని చెన్నారావుపేట పశువైద్యాధికారి శ్రీనివాస్ (9849232065) పేర్కొన్నారు.

వైరస్‌తో వచ్చే వ్యాధులు–నివారణ..

కోళ్లలో సాధారణంగా చలికాలంలో శ్వాస సంబంధ సమస్య అధికంగా ఉంటుంది. ఇందులో కొన్ని బ్యాక్టీరియా, వైరస్‌లతో పాటు సరైన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం వల్ల కలుగుతాయి.

కాల్షియం లోపం..

కాల్షియం దాతు లోపం వల్ల కాళ్లు, మెడ సుడి పడిపోయి కింద పడిపోతాయి. ఇది ఎక్కువ చలి కాలంలో వస్తుంది. దీని నివారణకు అస్కల్ లేదా బిన్‌కాల్ సిరపులను తీసుకోని లీటర్ నీటికి 5 ఎంఎల్ కలిపి తాగించాలి.

ఇన్‌ఫెక్షన్(ఐబీ)..


నాలుగు వారాల్లోపు కోడి పిల్లలకు ఎక్కువగా వస్తుంది. గుడ్లు మాములుగా ఉండవు. గురక, కళ్లు, వుక్కు నుంచి నీరు కారడం, ఊపిరి సరిగా ఆడకపోవడం, దగ్గు లక్షణాలు కలిగి ఉంటుంది. వీటి నివారణకు ఐబీ లైవ్ వ్యాక్సిన్ వేయించాలి.

ఇన్‌ఫెక్షన్ లారెంగో(ఐఎల్‌టీ)..

శ్వాస సంబంధిత లక్షణాలు, చీదుట, ముక్కు నుంచి రక్తంతో కూడిన మ్యూకస్, కళ్ల నుంచి నీరు రావడం, ముఖం ఉబ్బు కలిగిన లక్షణాలు ఉంటాయి. వీటి నివారణకు ఐఎల్‌టీ టీకా వుందును ముక్కులో లేదా నీటి ద్వారా అందించాలి.



శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కోడి



ఫ్యాక్స్ రోగం కలిగిన కోడి



కొక్కు వ్యాధి వచ్చిన కోడి



డయేరియా రోగం కలిగిన కోడి

కొరైజా రోగం..

గురక, ముక్కు, కళ్ల నుంచి నీరు వస్తుంది. యాంటిబయాటిక్ మందులు, యాజమాన్య పద్ధతులు పాటించాలి.

న్యూకసల్ వ్యాధి..

శ్వాస, జీర్ణకోశ, నరాల సంబంధిత లక్షణాలు(పక్షపాతం), పచ్చ రంగు విరేచనాలు కలిగి ఉంటాయి. వీటి నివారణకు ఎఫ్, ఆర్ 2బీ, లసోటా, ముక్తేశ్వర్ టీకాలు వేయాలి.

మైకోప్లాస్మోసిస్:

ఈ వ్యాధి సోకిన కోళ్లు దగ్గు, ముఖం వాపు, ముక్కు, కళ్ల నుంచి నీరు స్రవిస్తుంది. నివారణకు తైలాన్, గాలిమైసిన్ కలిపిన ఆహారం అందించాలి.

ఆస్పర్జిల్లోసిస్:

శ్వాస సంబంధిత లక్షణాలు, శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బందులు పడుతాయి. నివారణకు పారిశుద్ధ్యం, పొడి వాతావరణం అవసరం. భూజుపట్టిన మేతను ఉపయోగించకూడదు.

చికెన్ ఫ్యాక్స్..

శరీరం మొత్తం మీద, కడుపులోనూ కురుపుల వృధిరిగా ఏర్పడుతాయి. నివారణకు హోస్టాసైక్లిన్ ఫొడర్ నీటిలో కలిపి తాగించాలి. ఈ వ్యాధి రాకుండా ఉండటానికి వుందస్తుగా ఆక్సీటెట్రా సైక్లిన్ టీకా వేయించాలి.

యాజమాన్య పద్ధతులు..

- కోళ్లు ఉన్న ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలి.
- వ్యాధులు లేని చోటు నుంచి కోడిపిల్లలను తెచ్చుకోవాలి.
- అన్ని ఒకేసారి తెచ్చి ఒకేసారి తీసేవేసే పద్ధతి మంచిది.
- సరిపడా స్థలం, గాలి, వెలుతు రు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి.
- పోషకాలు కలిగి ఉండేలా చూసుకోని పరిశుభ్రమైన నీటిని అందించాలి.
- కోళ్లను ఉదయం, సాయంత్రం పరిశీలించాలి. చనిపోయిన వాటిని వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌లకు పంపాలి.
- వైద్యుడి సూచనతో రోగ నిరోధక టీకాలు వేయించాలి.



పశువైద్యాధికారి శ్రీనివాస్

పతనమవుతున్న టమాట ధరలు

వరంగల్ సిటీ: వరంగల్ లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్లో టమాట ధరలు రోజురోజుకు పతనమవుతున్నాయి. లోకల్ టమాట బాగా వస్తున్న క్రమంలో ధరలు ఒక్కసారిగా పడిపోయినట్లు వ్యాపారులు తెలుపుతున్నారు. రైతులు 10 కిలోల బస్తాను రూ.30లకే అమ్ముకుంటున్నారు. హోల్‌సేల్, చిరు వ్యాపారులు ఎత్తుకు(మూడున్నర కిలోలు) రూ.15లకు అమ్ముతున్నా వినియోగదారుల నుంచి స్పందన కరువైందని వారు వాపోతున్నారు. కిలోకు రూ.5 అంతకంటే తక్కువకు అమ్ముతామన్నా చలి కాలంలో పులుపు రకానికి చెందిన టమాట కూరను వండుకోవడానికి వినియోగదారులు ఆసక్తి చూపడం లేదని చిరు వ్యాపారులు తెలుపుతున్నారు. ధరలు మరింత పడిపోతే టమాట పచ్చడి కోసం కొనుగోలు చేస్తామని పలువురు వినియోగదారులు తెలపడం విశేషం.




వినియోగదారులు లేక వెలవెలబోతున్న మార్కెట్ ఆవరణ

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.2°/15.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్ ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు



మూవీస్ నౌ

ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్




హెచ్‌బీవో

ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్

ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్

ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా

ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



న్యూస్‌బాక్స్

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు



విజయ్‌ని ఆటోలో ఎక్కిస్తున్న ఎస్సై రమేష్

కాజీపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్‌కు ముల్కనూర్ ఎస్సై రమేష్ చేయూతనందించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా నర్మెట మండలంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బొట్టు విజయ్‌కుమార్ ద్విచక్రవాహనం అదుపు తప్పి కాజీపేట ఫాతిమానగర్ బ్రిడ్జిపై పడిపోయాడు. అదే సమయంలో కాజీపేట వైపు వస్తున్న ముల్కనూర్ ఎస్సై రమేష్ గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం వెంటనే కాజీపేట పోలీసులకు సమాచారం అందించారు. రోడ్డుపై పడిపోయి తల్లడిల్లుతున్న వ్యక్తిని ఆస్పత్రికి తరలించినందుకుగాను ఎస్సై రమేష్‌ను పలువురు అభినందించారు. విజయ్‌కుమార్‌కు తీవ్రంగానే గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కాజీపేట: సోమిడిలోని శ్రీకృష్ణ దేవాలయంలో సోమవారం యాదవ కుల సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షుడు కాయిత బాలరాజు ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు కాయిత జగం చేరాలు, వైఎస్సార్ సీపీ గ్రేటర్ అధ్యక్షుడు కాయిత రాజ్‌కుమార్‌యాదవ్ సంఘం ఏర్పాటు, అభివృద్ధిపై నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో కాయిత పరుశురాములు, సకినాల మల్లయ్య, కాయిత చేరాలు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట: కాజీపేటలోని శ్వేతార్కమూలగణపతి దేవాలయం ఆవరణలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం వేదపండితులు దత్తాత్రేయశర్మ ఆవిష్కరించారు. ఆలయంలో శ్వేతార్కుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భద్రకాళి దేవస్థానం ఆస్థాన పండితుడు అనంతమల్లయ్యశర్మ రూపొందించిన క్యాలెండర్‌ను విడుదల చేసి భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మ, మేనేజర్ రవి, మణిదీప్, సుధీర్, శ్రీనివాస్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

కాజీపేట: రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాకు కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాజీపేట చౌరస్తాలో సోమవారం టీఆర్ఎస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతు సంఘం సమితి కోఆర్డినేటర్ సుంచు కృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు 108 లీటర్ల పాలతో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎండీ.సోని, కోల వినోద, మర్యాల కృష్ణ, పి.శివకుమార్, దానం, కేదారియాదవ్, భిక్షపతి, రఘురాం, మహమూద్, శంకర్, సుబ్బు, సరోజినీదేవి, మోడెం సురేందర్, రవి, క్యాప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అడుగడుగునా బురదే..!

- దెబ్బతిన్న సైడ్ డ్రెయిన్లు
- రోడ్లపైకి మురుగునీరు
- దుర్వాసన, దోమలు, పందుల స్వైర విహారం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

సాక్షి ఫోకస్





రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు, (ఇన్‌సెట్‌లో) ధ్వంసమైన డ్రెయినేజీ

కాజీపేట అర్బన్: నగరంలోని న్యూశాయంపేటలో మురుగునీరంతా రోడ్లపైకి చేరుతోంది. ఏళ్ల కాలం నాటి సైడ్ డ్రెయిన్ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు న్యూశాయంపేట వాసులు. మారుతున్న కాలానికనుగుణంగా, పెరిగిన జనాభాకనుగుణంగా సైడ్ డ్రెయిన్స్ నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తుండటంతో గ్రామ ప్రజలు రోడ్లపై మురుగుతో ప్రయాణం కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలను అనుకుని ఉన్న రహదారిపై నిత్యం మురుగు నీరు చేరడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో వైపు గ్రామానికి నడిబొడ్డున ఉన్న రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు సైతం స్వైర విహారం చేసి స్థానికులను అనారోగ్యం బారిన పడేస్తున్నాయి. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి సైడ్ డ్రెయిన్లు నిర్మించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనారోగ్యం బారిన పడుతున్నాం..



న్యూశాయంపేటలో సరైన సైడ్ డ్రెయిన్లు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దుర్వాసనతో పాటు దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో గ్రామస్తులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలి.

– పెరుగు సురేష్, న్యూశాయంపేట

ఈ–పాస్ ద్వారానే ఎరువులు

ఎంపీపీ కొండపాక సుకన్య



పీఓఎస్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుకన్య

హసన్‌పర్తి: ఇక నుంచి ఈ–పాస్ ద్వారానే ఎరువుల విక్రయాలు చేపడుతారని ఎంపీపీ కొండపాక సుకన్య–రఘు అన్నారు. ఈ–పాస్ విధానం ద్వారా సోమవారం నుంచి ఎరువుల విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హసన్‌పర్తి మండల కేంద్రంలోని లక్ష్మీ ఫర్టిలైజర్ షాపులో పాయింట్ ఆపరేటింగ్ సేల్(పీఓఎస్)యంత్రాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఎరువులు కొనేందుకు వచ్చే రైతులు తమ ఆధార్‌కార్డులు వెంట తీసుకురావాలన్నారు. ఎరువుల అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈవిధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. డీలర్లు అక్రమానికి పాల్పడినట్లు తేలితే అనుమతిని రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్, సర్పంచ్ బండా రత్నాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, తిరుపతి, ఫర్టిలైజర్ డీలర్లు పున్నంచందర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం



భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ ఝాన్సీ

భీమారం: భీమారంలోని లార్డ్ అనాథాశ్రమంలో సోమవారం హసన్‌పర్తి హైస్కూల్‌కు చెందిన ఎస్సెస్సీ(2005–2006) బ్యాచ్‌కు విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 56వ డివిజన్ కార్పొరేటర్ నాగమళ్ల ఝాన్సీ–సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రమేష్, దినేష్, ప్రశాంత్, సిద్ధార్థ, రమేష్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ అభినందనీయం



దుప్పట్లను పంపిణీ చేస్తున్న సీఐ

కాజీపేట: అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని సీఐ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం కాజీపేట రైల్వే ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని టీఆర్ఎస్ 36వ డివిజన్ అధ్యక్షుడు పి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో వంద మంది వృద్ధులకు దుప్పట్లను అందించారు. డీజిల్ లోకో షెడ్ డీఈఈ రవికుమార్, రవి, పిల్లి క్రిష్టఫర్, సోని, సుంచు కృష్ణ, సదానందం, కృష్ణ, సిరిల్‌లారెన్స్, కోల వినోద, సరోనినీదేవి, దశరథం, నరేష్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలి



హన్మకొండ చౌరస్తా: కుమార్‌పల్లిలోని బుద్ధభవన్ పరిసర ప్రాంతాల్లో డస్ట్‌బిన్లు లేకపోవడంతో స్థానికులు రోడ్లకిరువైపులా చెత్త వేస్తున్నారు. మున్సిపల్ అధికారులు జరిమానాలు విధిస్తామని చెబుతున్నారే కానీ డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయడంలేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలి.

– ఒగ్గుల రాంచంద్రశేఖర్, బుద్ధభవన్

చేతిపంపును తొలగించాలి



42వ డివిజన్ రెడ్డి కాలనీలోని రోడ్ నెంబర్–2లో స్థానికులకు నీటి సౌకర్యార్థం గతంలో వేసిన చేతిపంపు పాడవడంతో బోర్‌ను తొలగించారు. చేతి పంపును అలాగే ఉంచారు. దీంతో ప్రజలు రాత్రి వేళల్లో ప్రమాదాలకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి చేతి పంపును పూర్తిగా తొలగించాలి.

– పాక రాజు, రెడ్డికాలనీ

ప్రమాదవశాత్తు లారీ క్లీనర్ మృతి

కాజీపేట అర్బన్: లారీని శుభ్రం చేస్తూ ప్రమాదవశాత్తు అదే లారీ కింద పడి క్లీనర్ మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. సుబేదారి ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన రైస్‌బాయ్(37) హైదరాబాద్‌కు చెందిన ఓ లారీపై క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కాజీపేట మండలం కడిపికొండ ఆర్వోబీ వద్ద లారీ టైర్ కింద బండరాయిని పెట్టి లారీని శుభ్రపరుస్తున్నాడు. ఒక్కసారిగా బండరాయిపై నుంచి లారీ వెనక్కి జరగడంతో లారీ కింద పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



DISTANCE EDUCATION

■ **Acharya Nagarjuna University** Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc., 9030577221, 9392919190 [M-20]



J.S.R సన్ సిటీ గ్రూప్స్

■ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్టలో వరంగల్ హైవే ఫేసింగ్ లేఅవుట్ ప్లాట్లు, ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. EMI, బ్యాంక్‌లోన్. మార్కెటింగ్‌కు టీం లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9502040100. [W-680990]

HOUSE FOR SALE

■ HNK కొత్తూర్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర 375 చ॥గ॥ల G+2 (2058x3Sq.fts) N/F 40' & 15Ft Roads పక్కా వాస్తు గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885053560 [W-688309]

PLOT FOR SALE

■ గ్రేటర్ WGL మున్సిపాల్ పరిధిలో కుడా అప్రువుడ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్ రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం, Shekar Reddy. 8106968963 [W-688311]

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్రదించండి॥ సెల్: 7060155247, 8449459755. [G-607]



COLLEGE FOR SALE

■ **Sale for Vocational** Junior College & Wanted Staff for BPT and B.Sc Nursing (Male/ Female) Cont: 9177631014, 7396326628. [W-688266]

CIBIL SERVICES

■ CIBILకి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-680991]

SIRI ASSOCIATE

■ పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్ ఇప్పించబడును. PAN కార్డ్ & IT రిటర్న్ చేయించబడును & కుడా లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును & కొనబడును. 9666142226, 8886730301. [W-688263]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■ బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సంప్ర॥ 7060175010, 7060156940. [C-885023]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ తెలంగాణ వార్తలు TV 24x7 ఛానెల్ మీ ఏరియాలో పెట్టాలనుకుంటున్నారా!, మీరు తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టండి. అధిక మొత్తంలో సంపాదించండి. 9248011114, 7093649540. [H-684207]

HEALTH CARE



SKIN & SEX SPECIALIST

■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]



■ **ISO 1400I: 2015 సర్టిఫైడ్ గల రియల్** ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ హన్మకొండ, వరంగల్, కాజీపేట ఏరియాల్లో పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఆఫీస్ బాయ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) కావలెను. 9121032390. [W-688308]

■ **Lab Technicians Exp.** Nurses GNM/ B.Sc(N) and X-Ray Technicians Cont: Guardian Hospital, Opp: L.B. College, Mulugu "X" Road, Warangal [WA-306]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

■ అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. కొంపల్లి మరియు సిటీ ఏరియాలలో పని చేయుటకు 12 గం॥లు డ్యూటీ రూం+ భోజన సౌకర్యం. Ph: 9000705361, 8019373043. [H-694890]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 205/-రూ॥ అదనపు లైను 55/- రూ॥లు మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ
9010144453
9505507558
వరంగల్
9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మళ్లీ ఆందోళన బాట..

- నేటి నుంచి బోధనేతర ఉద్యోగుల నిరసనలు
- వీసీ హామీ విస్మరించడంతో ఆగ్రహం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని బోధనేతర ఉద్యోగులు మళ్లీ ఆందోళన బాట పట్టబోతున్నారు. గతంలో తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేసిన 8 ఉద్యోగ సంఘాలు మళ్లీ ఈ నెల 2 నుంచి ఆందోళన చేపట్టబోతున్నారు. కేయూ ఎన్జీఓ, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్‌తో పాటు మరో 6 సంఘాల ఉద్యోగులు కలిసి గత నెలలో పది రోజుల పాటు తమ సమస్యలను పరిష్కారం వివిధ రూపాల్లో నిరసనలు చేశారు. స్పందించిన వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న గత సంవత్సరం డిసెంబర్ 30 వరకు 5 డిమాండ్లను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. క్లాస్ ఫోర్త్ కేటగిరీలో యూనివర్సిటీలో 60 నుంచి 70 వరకు ఉద్యోగాల ఖాళీల్లో అంతర్గతంగానే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, దినసరి వేతన ఉద్యోగులకు రూ.611 నుంచి రూ.811 వరకు వేతనాలను పెంచాలని, 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న లంప్సమ్ ఉద్యోగులను దినసరి వేతన ఉద్యోగులుగా నియమించాలని, క్లాస్‌ఫోర్త్‌లోని దినసరి వేతన ఉద్యోగులలో అర్హులైన వారిని ఎన్జీవోలుగా నియమించాలనే డిమాండ్లపై అమలుకు వీసీ అంగీకరించారు. కానీ హామీని విస్మరించి ఆ డిమాండ్లను పరిష్కరించకపోవడంతో మళ్లీ యూనివర్సిటీలో ఆందోళనకు సిద్ధమయ్యారు.

పదోన్నతుల్లో అవకతవకలు..

బోధనేతర సిబ్బందికి ఇచ్చిన హామీలో ఒకే ఒక్క డిమాండ్‌ను నెరవేర్చారు. జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతుల కల్పనకు ఉత్తర్వులు ఇచ్చారు. ఇందులోనూ అభ్యంతరాలు ఉన్నాయని ఉద్యోగ సంఘాల బాధ్యులు అంటున్నారు. టెస్టుకో టాలో 12 మందికి, సీనియరిటీ కోటాలో 12 మందికి జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించారు. అయితే టెస్టు కోటా కింద టెస్టులో ఉత్తీర్ణత సాధిస్తేనే పదోన్నతి కల్పించాల్సి ఉండగా ముగ్గురికి ఉత్తీర్ణత కానప్పటికీ పదోన్నతి కల్పించారని పలువురు ఆరోపించారు. 100 మార్కులకు 36 మార్కులు సాధించాల్సి ఉండగా వీసీ 30 మార్కులకే తగ్గించి 30 మార్కులు వచ్చిన వారిలో ఐదుగురికి సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించారనే ఆరోపణలున్నాయి. టెస్టు కోటా కింద పదోన్నతులు కల్పించేందుకు గత ఏడాది అక్టోబర్‌లో టెస్టు నిర్వహించారు ఉద్యోగ సంఘాల ఆందోళనలతో ఫలితాలు వెలడించి పదోన్నతులు కల్పించినా పలు కారణాలతో మరికొందరి ఫలితాలు వెల్లడించలేదు. పదోన్నతుల కల్పనలో తమ అభ్యంతరాలు పరిశీలించి సరిచేయాలని ఉద్యోగ సంఘాల బాధ్యులు డిమాండ్ చేస్తున్నారు.

విషెస్ చెప్పేందుకు వెళ్తూ..

- రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం
- న్యూ ఇయర్ రోజున విషాదం



తేజ(ఫైల్)

వరంగల్: స్నేహితులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పేందుకు వెళ్తూ ఓ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. మట్టెవాడ సీఐ ఎం.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేటకు చెందిన ఎంజాల తేజ(21) రాంపూర్‌లోని వీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లొమా మూడో సంవత్సరం చదువుతున్నారు. సోమవారం తన స్నేహితులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పేందుకు ఉదయం హన్మకొండకు తన స్నేహితుడి బైక్‌పై బయల్దేరాడు. ఈ క్రమంలో సెంట్రల్‌జైలు ఎదుట రోడ్డుపై వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో కింద పడిపోయాడు. ఈ క్రమంలో అదే లారీ తేజపై నుంచి వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యార్థిని ఢీకొట్టిన లారీ ఆపకుండా వెళ్లిపోవడంతో సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించగా కోదాడకు చెందిన శ్రీలక్ష్మీశ్రీనివాస లారీ సర్వీసుకు చెందిన లారీగా పోలీసులు గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుల సీఐ తెలిపారు. కొత్త సంవత్సరం రోజునే తమ కొడుకు మృతిచెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఆటోనగర్–ఎంజీఎం చౌరస్తా, పోతన రోడ్డు, ములుగు రోడ్డు వరకు రహదారి ప్రమాదకరంగా మారినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు అంటున్నారు.

నేడు సాధారణ వైద్య సేవల బంద్

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన



ఎంపీ దయాకర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఐఎంఏ నాయకులు

ఎంజీఎం: కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును తీసుకురావడాన్ని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపు మేరకు మంగళవారం సాధారణ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సుదీప్, సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఐఎంఏ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్‌ఎంసీ బిల్లును మంగళవారం లోక్‌సభలో ఆమోదించనున్న నేపథ్యంలో జనవరి 2వ తేదీని బ్లాక్‌డేగా పరగణించనున్నట్లు తెలిపారు. మంగళవారం అత్యవసర సేవలను మినహాయించి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రతీ వైద్యుడు సాధారణ సేవలను నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ప్రకారం ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యం యూజీ, పీజీ సీట్లలో వారి ఇష్టానుసారం ఫీజులు నిర్ణయించుకోవడమే కాకుండా 60 శాతం సీట్లను ప్రైవేట్ యాజమాన్యమే నింపుకోవడం జరుగుతుందన్నారు. దీంతో మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. చైనా, రష్యా, నేపాల్ వంటి దేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు అర్హత పరీక్ష లేకుండా నేరుగా ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతించడం వల్ల రోగులకు సరైన వైద్యం అందదన్నారు. ఐదున్నర సంవత్సరాలు చదివిన తరువాత కూడా ప్రాక్టీస్ చేయడానికి మరొక అర్హత పరీక్ష పెట్టడం సరికాదన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకించాలని కోరుతూ ఎంపీ పసునూటి దయాకర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, డాక్టర్ పిల్లి సాంబశివరావు, కస్తూరి ప్రమీళ, తాళ్ళ రవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల అమలు జరిగేనా..!

- సంవత్సర కాలంగా వాయిదా పడుతున్న వైనం
- నేటికీ పూర్తికాని సీసీ కెమెరాల ఏర్పాటు

వరంగల్ సిటీ:

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో సెలవుల అనంతరం మంగళవారం నుంచి ప్రారంభంకానున్న గుర్తింపు కార్డుల జారీ అమలు జరిగేది అనుమానంగానే కనిపిస్తోంది. పక్కాగా 2వ తేదీ నుంచి వ్యాపారులతో సహా అన్ని వర్గాల కార్మికులకు గుర్తింపు కార్డులు ఉంటేనే మార్కెట్లోకి అనుమతి ఉంటుందని మార్కెట్ చైర్మన్ ధర్మరాజు అనేక సమావేశాలు ఏర్పాటు చేసి, చాంబర్ ప్రతినిదులకు పలుమార్లు విన్నవించిన విషయం తెలిసిందే. అయితే కార్డుల జారీ విషయాన్ని చాంబర్ ప్రతినిధులు, వ్యాపారులు సరిగ్గా పట్టించుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ఐడీ కార్డుల జారీతో పాటు అదనపు సీసీ కెమెరాల ఏర్పాట్లు పూర్తయితే మార్కెట్లో ఎలాంటి సంఘటనలు జరిగినా గుర్తించడం సులభతరమవుతుందని, తప్పక ఐడీ కార్డులను జారీ చేయాలని పాలకవర్గం కొలువు తీరినప్పటి నుంచి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. మరో మూడు నెలలు గడిచిపోతే పాలకవర్గం పొడిగించిన సమయం కూడా ముగిసిపోనుండగా, గుర్తింపు కార్డుల జారీ మాత్రం పూర్తికాలేదు. ఇప్పటికే సీసీ కెమెరాల కాంట్రాక్టర్‌కు నోటీస్ సైతం జారీ చేసినట్లు తెలిసింది. అయినా సీసీ కెమెరాల బిగింపు లక్ష్యం మాత్రం పూర్తికావడం లేదు. నేడు మార్కెట్ చైర్మన్, కార్యదర్శి ఏం నిర్ణయం తీసుకుంటారోనని అన్ని వర్గాల కార్మికులు, వ్యాపారులు ఎదురు చూస్తున్నారు.


ఐడీ కార్డుల జారీపై చాంబర్ ప్రతినిధులతో మాట్లాడుతున్న చైర్మన్, కార్యదర్శి(ఫైల్)

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మహేందర్


మహేందర్‌ను అభినందిస్తున్న బీసీ సంఘం నాయకులు

ఐనవోలు: మండలంలోని పంథిని గ్రామానికి చెందిన బండి మహేందర్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బీసీ విద్యార్థి మహాగర్జన సభలో ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తెలిపారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా లెఫ్ట్ ఫ్రంట్



సమావేశంలో మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి

న్యూశాయంపేట: టీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నయ రాజకీయ శక్తిగా బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్ అవతరించనుందని సీపీఎం అర్బన్ జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవరెడ్డి తెలిపారు. సోమవారం హన్మకొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో మహిళలు, కార్మికులు, రైతుల కోసం కనీస వేతనాలు తదితర సమస్యలపై రెండు రోజుల మహాసభల్లో పోరాటాలకు కార్యాచరణ రూపొందించినట్టు వివరించారు. ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. సమావేశంలో నాయకులు టి.ఉప్పలయ్య, రాగుల రమేష్, వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, ఆరూరి రమేష్, డి.తిరుపతి పాల్గొన్నారు.

నేడు 'ఉద్యోగాల సాధన పోరాట యాత్ర'

- కేయూ ప్రాంగణంలో సభకు ఏర్పాట్లు
- సభను విజయవంతం చేయాలి
- వామపక్ష యువజన విద్యార్థి సంఘాల బాధ్యుల పిలుపు


గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల బాధ్యులు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌చేస్తూ హైదరాబాద్‌లో డిసెంబర్ 27న వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యోగాల సాధన పోరాట యాత్ర ముగింపు సభ మంగళవారం ఉదయం 10:30 గంటలకు కేయూలోని ఆడిటోరియం సమీపంలో ముగింపు సభకు ఏర్పాట్లు చేశారు. ఏఐఎస్ఎఫ్, టీవైఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐడీఎస్ఓ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ సాధన పోరాట యాత్రను చేపట్టారు. ఈ బస్సు యాత్ర నేడు కేయూకు చేరుకుంటోంది. సీఎం కేసీఆర్ ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో పలు ప్రభుత్వ శాఖల్లో లక్షా 27 వేల ఖాళీలున్నాయని, కొన్ని నెలల్లో ఈ ఖాళీలను భర్తీ చేస్తామని గతంలో చెప్పిన కేసీఆర్ ఆ తరువాత అన్ని ఉద్యోగాలు ఎక్కడి నుంచి ఇస్తామని అంటున్నారని విమర్శించారు. ముగింపు సభకు ఏర్పాటుచేసిన సభా స్థలిని పలు సంఘాల నాయకులు జిన్నా, పి.మోహన్‌రాజు, హకీం నవీద్, గడ్డం నాగార్జున, సారయ్య, దొగ్గెల తిరుపతి, కె.నరేష్ ద్రవిడ్, తీగల నాగరాజు, చిరంజీవి పాల్గొన్నారు. కాగా ఈ ముగింపు సభలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య, ఓయూ ప్రొఫెసర్ ఖాసీం పాల్గొంటారని వారు తెలిపారు.

డిమాండ్లు ఇవే..

ప్రభుత్వ రంగాల్లో ఖాళీలన్నింటినీ వన్‌టైం రిక్రూట్‌మెంట్ ద్వారా ఒకేసారి భర్తీ చేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అకడమిక్ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐటీ సెక్టార్‌లో శిక్షణ ఇచ్చి ప్రతి ఏటా రిక్రూట్‌మెంట్ చేపట్టాలని అన్నారు. మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని, ఆత్మహత్యకు పాల్పడిన యువకుల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

విద్యా కమిషన్‌ను ఏర్పాటుచేయాలి

- ఫిబ్రవరిలో గ్రామీణ విద్యా సదస్సులు
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

విద్యారణ్యపురి: విద్యలో అసమానతల తొలగింపునకు విద్యా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల జిల్లాస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు కోరుకున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కొనసాగించేందుకు సమాంతరంగా తెలుగు మీడియంతో పాటు ఇంగ్లిష్ మీడియంను కూడా అన్ని పాఠశాలల్లో ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రాములు డిమాండ్‌చేశారు. విద్యాహక్కు చట్టంలో విద్యార్థులకు ప్రవేశ వయస్సు 3 సంవత్సరాలకు సవరించాలన్నారు. ఎయిడెడ్, మోడల్, కేజీబీవీ టీచర్లకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల వేతనాలు 10వ పీఆర్సీకి అనుగుణంగా పెంచాలన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యాసదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్ సంక్షోభాన్ని ప్రభుత్వం పరిష్కరించి పదోన్నతులు, బది లీలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. పండిట్, పీఈటీల కు అప్‌గ్రేడేష న్‌ను వెంటనే చేపట్టాలని అన్నారు. సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమశేఖర్, రాష్ట్ర అడిట్ కమిటీసభ్యులు సదానంద్, అర్బన్, రూరల్ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి, రవీందర్‌రాజు, కుమారస్వామి, రాజు, బాధ్యులు డాక్టర్ విద్యాదేవి, అన్నాదేవి, కిరణ్‌కుమార్, సదాశివుడు, రఘుపతిరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, లింగారావు, సుజన్ ప్రసాద్, కుమారస్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 70 కేసుల నమోదు

- హన్మకొండ పోలీసుల రికార్డ్

హన్మకొండ చౌరస్తా: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల హన్మకొండ పోలీసులు రికార్డ్ సృష్టించారు. సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ సీఐ ఎదుళ్ల కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం (డిసెంబర్ 31) రాత్రి 10.30 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు 70 కేసులు నమోదయ్యాయి. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇంత పెద్ద సంఖ్యలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. సీఐ కిషోర్‌కుమార్‌ను డీసీపీ మురళీధర్ అభినందించారు.

దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందజేయాలి

నవతెలంగాణ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.ఆజీం

ఖిలా వరంగల్: దివ్యాంగులకు డివిజన్ వారిగా సదరం క్యాంపును ఏర్పాటు చేసి సదరం సర్టిఫికెట్‌ను అందజేయాలని నవ తెలంగాణ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.ఆజీం కోరారు. సోమవారం వరంగల్ స్టేషన్ రోడ్డులో అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రమ అధ్యక్షతన వికలాంగుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆజీం హాజరై మాట్లాడారు. దివ్యాంగులకు ప్రతినెలా రూ.1,500 పెన్షన్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. జిల్లాలో అధికారులు మండలం, డివిజన్ల వారీగా సదరం క్యాంపులను ఏర్పాటు చేసి అర్హులైన వారికి సర్టిఫికెట్‌ను అందజేయాలని ఆయన కోరారు. సంఘం బాధ్యులు సాంబమూర్తి, అశోక్, రేణుక, అన్వర్, సారంగపాణి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఇంటర్ జోనల్ వర్సిటీ టోర్నమెంట్‌కు కేయూ హ్యాండ్‌బాల్ ఉమెన్ జట్టు

కేయూ క్యాంపస్: జలంధర్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ జోనల్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు కేయూ హ్యాండ్‌బాల్ ఉమెన్ జట్టు వివరాలను సోమవారం కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ గాదె పాణి తెలిపారు. ఎ.వసంత(ప్రియదర్శిని డిగ్రీ కాలేజి, ఖమ్మం), ఎ.శ్రీలక్ష్మి(క్రీస్తు జ్యోతి డిగ్రీ కాలేజి, ఖమ్మం), వై.అర్చన(యూనివర్సిటీ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కేయూ), డి.ప్రతిమ (వాగ్దేవి డిగ్రీ కాలేజి, హన్మకొండ), వి.శిరీష(ఎస్‌సీడబ్ల్యూ డిగ్రీ కాలేజి, కొత్తగూడ), సీహెచ్.నీరజ(యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఉమెన్ ఇంజనీరింగ్ కేయూ), ఎ.సంధ్యారాణి(యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్, కేయూ), బి.శ్రీలత(రామకృష్ణ డిగ్రీ కళాశాల, నర్సంపేట), ఎం.సౌజన్య(రుద్రమదేవి మహిళా డిగ్రీ కళాశాల, నర్సంపేట), ఎస్.స్నేహ, ఎ.నాయిసింహా, ఎస్ సుమన్‌శ్రీ(కిట్స్, వరంగల్), కె.సువర్ణ (తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి), బి.మాధవి, ఎల్.అనూష, ఎ.సంధ్య(న్యూసైన్స్ డిగ్రీ కళాశాల, హన్మకొండ) ఉన్నారు. ఈ జట్టుకు కోచ్‌కమ్ మేనేజర్‌గా సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రమేష్ వ్యవహరిస్తున్నారు.





త్రీడీ వాల్స్.. అదుర్స్





డిజైన్ ఇలా..

రకరకాల గ్రానైట్స్, మార్బుల్స్ అందుబాటులో ఉన్నట్లే ప్రస్తుతం మార్కెట్‌లో త్రీడి లుక్ డిజిటల్ వాల్‌పేపర్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఇంట్లో అందమైన డిజిటల్ డిజైన్స్‌ను గోడలకు అతికించుకుంటే సరికొత్త రూపం వస్తుంది. ఇరుకుగా ఉన్న హాల్ అయినా ఇలాంటి వాల్‌పేపర్స్‌ను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్తలుక్ వచ్చేస్తుంది.

కస్టమైజ్డ్ పేపర్స్

కస్టమైజ్డ్ పేపర్స్ సైతం అందుబాటులోకి వచ్చాయి. ఇదివరకు అన్నీ ఒకేవిధంగా రోల్‌లు వచ్చేవి. ఇప్పుడు పీస్‌ల మాదిరిగా వస్తున్నాయి. వినియోగదారులకు ఎంత సైజ్‌లో, ఏ మోడల్ కావాలంటే దానిని ఆర్డర్ తీసుకొని అందిస్తున్నారు. కస్టమర్‌లకు క్యాట్‌లాగ్‌లు చూపించి ఆర్డర్లను బుక్ చేసుకుంటున్నారు.

- వాల్‌పోస్టర్లతో ఇంటికి కొత్త అందాలు
- రెడీమేడ్ డిజైన్లపై ఆసక్తి చూపుతున్న ప్రజలు
- స్క్వేర్ ఫీట్‌కు రూ. 30 ధర

సాక్షి, వరంగల్ రూరల్:

మీ ఇంటి గోడలు మాములుగా ఉన్నాయా.. రోజు చూసి బోర్ కొట్టిందా.. అయితే ఒకసారి గమనించండి.. మార్కెట్‌లో రకరకాల మార్బుల్స్, గ్రానైట్స్‌లాగే త్రీడీ డిజిటల్ వాల్‌పేపర్స్ అందుబాటులోకి వచ్చాయండి.. చూశారంటే అస్సలే వదిలిపెట్టరు..తక్కువ ఖర్చు.. తక్కువ సమయంతో ఇంటికి నయా లుక్ తేవచ్చు..ఇంట్లో ఇంటీరియల్ డిజైన్స్‌ను పెంపొందించుకుంటూ గోడలను సరికొత్తగా ముస్తాబు చేయొచ్చు. డిజిటల్, ప్రీమియమ్ త్రీడీవాల్ పేపర్స్‌తో ఇంటిని ఇంద్రభవనంలా తీర్చిదిద్దొచ్చు.

నగరవాసుల ఆసక్తి..

నగరవాసులు త్రీడీవాల్ పేపర్స్, ప్రీమియం వాల్‌పేపర్స్‌పై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు. ఒకప్పుడు ఇంటి అందాలు పెంచుకునేందుకు గ్రానైట్, మార్బుల్స్, స్టోన్స్‌పై ఆసక్తి చూపించేవారు. ప్రస్తుతం రెడీమేడ్ వాల్‌డిజైన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ ఖర్చు..తక్కువ సమయంలో కావాల్సిన లుక్‌లోకి తెచ్చుకుంటున్నారు. దీంతో పాటు ఇంటి బయటి గోడలను కొత్తగా డిజైన్ చేసుకునేందుకు స్టోన్ సేప్ పేపర్ డిజైన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. దూరం నుంచి చూస్తే అచ్చం రాళ్లలాగే ఈ డిజైన్లు ఉంటాయి. నగర ప్రజలకు అందుబాటు ధరల్లో త్రీడీ వాల్‌పేపర్స్ లభిస్తున్నాయి. వీటిని స్క్వేర్ ఫీట్‌కు రూ.30గా అమ్ముతున్నారు.

ఎంత సైజ్ కావాలంటే అంత సైజ్‌లో..




వినియోగదారుకలకు ఎంత సైజ్‌లో కావాలంటే అంత సైజ్‌లో త్రీడీవాల్ పోస్టర్లు అందుబాటులో ఉన్నాయి. త్రీడీవాల్ పేపర్స్‌తో ఇంటికి మంచి లుక్ వస్తుంది. నూతన గృహాన్ని నిర్మించుకున్న వారు ప్రత్యేకంగా ఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. ఒకప్పటికంటే ఇప్పుడు కొత్తకొత్త మోడల్స్ అందుబాటులోకి వచ్చాయి.

-కృష్ణ, క్రియేటివ్ ఇంటీరియల్స్, హన్మకొండ

- చిన్నారులు లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదుకు పోస్కో ఈ- బాక్స్
- జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

ఒక్క క్లిక్ చాలు..



కాజీపేట:

అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేసేందుకు బాధితులు భయపడుతున్నట్లు ఓ సర్వే ద్వారా జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం గుర్తించింది. బాధిత కుటుంబాలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఓ ఆన్‌లైన్ ఫిర్యాదు బాక్స్‌ను ఏర్పాటు చేసింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి వాస్తవికతను బహిర్గతం చేయడం కోసం ఉద్దేశించిన పోస్కో ఈ–బాక్స్ వివరాలు తెలుసుకుందాం..

పోస్కో ఈ-బాక్స్ అంటే ..

- లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిందే ఈ–బాక్స్.
- ఇది నేషనల్ కమిషన్ ఆన్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో పని చేస్తుంది.
- పోస్కో చట్టం కింద నేరస్తులకు సకాలంలో శిక్షలు పడేలా సంస్థ వ్యవహరిస్తుంది.
- ఫిర్యాదులను గోప్యంగా విచారణ చేస్తారు.
- యానిమేషన్ చిత్రం గల విండో పేజీకి నావిగేట్ ద్వారా ఒక క్లిక్‌తో ఫిర్యాదు చేయవచ్చు.
- ఫిర్యాదులను నమోదు చేసుకుని ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి బాలలకు న్యాయం చేస్తుంది.
- 16 ఏళ్లలోపు వారంతా బాలలుగా పేర్కొంది.

ఫిర్యాదు చేద్దామిలా...

నేషనల్ కమిషన్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ అధికారిక వెబ్‌సైట్ లాగిన్ అవ్వాలి. www.ncpcr.gov.in ఈ సైట్‌లో లాగిన్ అయిన తర్వాత ముఖ చిత్రం కింది భాగంలో పోస్కో ఈ–బాక్స్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయగానే ఫిర్యాదు ఎలా చేయాలో ఓ వీడియో ప్రదర్శితమవుతుంది. ఆ విండో కింది భాగంలో ఉన్న ప్రెస్ హియర్‌ను క్లిక్ చేయగానే ఫిర్యాదు చిత్రరూపాలు ఆరు కనిపిస్తాయి. వాటిపై క్లిక్ చేసి ఆ కింది భాగంలో పేరు, ఫోన్ నంబర్, ఉంటే ఈమెయిల్ ఐడీ పేర్కొనాలి. ఈ ఫిర్యాదు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు వెళ్తుంది. విచారణ గోప్యంగా చేస్తారు. విచారణలో వేధింపులు నిజమని నిర్ధారణ అయితే నిందితులకు శిక్షపడేలా ఆదేశాలు జారీ చేస్తారు.



పోస్కో ఈ-బాక్స్ లోగో

రహస్య విచారణ వ్యవస్థకు శ్రీకారం..

బాలలపై లైంగిక వేధింపులు జరిగితే కొంతమంది మాత్రమే కొన్నింటిపైనే ఫిర్యాదు చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యుడో లేదా దగ్గరి బంధువు, పరిచయం ఉన్న వ్యక్తి ద్వారా బాలలు లైంగిక వేధింపుల బారిన పడినప్పుడు చాలా సందర్భాల్లో ఫిర్యాదులు చేయడం లేదు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 2012 సంవత్సరంలో ఓ రహస్య విచారణ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించేందుకు పోస్కో ఈ–బాక్స్‌ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించింది.

బాధితుల వివరాలు గోప్యం..



“ చిన్నారులపై లైంగిక వేధింపులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడానికి ఎక్కువగా ప్రయత్నిస్తున్నాం. మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాల నుంచి ఎక్కువగా ఇటువంటి ఫిర్యాదులు వస్తున్నాయి. బాధితలకు పోస్కో చట్టంలో రక్షణ, ప్రభుత్వ చేయూత, విద్య, వృత్తి విద్యాల్లో శిక్షణ, సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ వంటి చర్యలను విస్తృతంగా చేపడుతున్నాం. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- డాక్టర్ కె.అనితారెడ్డి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్

ఓపీలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు





జనరల్ సేవలు ఇలా..

ప్రస్తుతం జీఎంహెచ్ ఆవరణలో గల వెల్‌నెస్ సెంటర్‌లో మూడు విభాగాల్లో వైద్య సేవలు (ఔట్ పేషంట్) అందిస్తున్నారు. అందులో జనరల్ విభాగంలో నలుగురు వైద్యులు, దంత విభాగంలో నలుగురు వైద్యులు, ఫిజియో థెరపీలో మరో ఇద్దరు వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. మూడు విభాగాల్లో 10మంది వైద్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉంటున్నారు.

వరంలా వెల్‌నెస్ సెంటర్

- ఆరు విభాగాల్లో పది మంది వైద్యుల సేవలు
- త్వరలో మరో మూడు విభాగాల సేవలు అందుబాటులోకి..
- ప్రతి రోజు దాదాపు 300 మందికి వైద్య పరీక్షలు

ఆల్ ఈజ్ వెల్

హన్మకొండ చౌరస్తా: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, పెన్షనర్ల సంక్షేమం కోసం వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎంప్లాయీస్ హెల్త్‌కార్డు(ఈహెచ్‌ఎస్), జర్నలిస్టు హెల్త్‌కార్డు (జేహెచ్‌ఎస్)ల ద్వారా అధునాతన వైద్య పరికరాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని లబ్ధిదారులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తున్నారు. ఆయా వర్గాలకు అందిస్తున్న వైద్య సేవలపై ఉద్యోగులు, పెన్షనర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ప్రారంభమై అనతికాలంలో ఉద్యోగుల, జర్నలిస్టుల ఆదరణ పొందుతున్న వెల్‌నెస్ సెంటర్ నిర్వహణ తీరుపై 'సాక్షి'ప్రత్యేక కథనం..

త్వరలో ఆప్తాల్మిక్ సేవలు

వెల్‌నెస్ సెంటర్‌లో త్వరలో ఆప్తాల్మిక్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈజేహెచ్‌ఎస్ సీఈఓ డాక్టర్ కె.పద్మ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సుముఖత చూపినట్లు ఇన్‌చార్జి సురేష్ తెలిపారు. వీలైనంత త్వరంలో గైనిక్, ఈఎన్‌టీ సేవలను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.

సుమారు 25వేల మందికి సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 14 వేల మంది ఉపాధ్యాయులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న దాదాపు మరో 5వేల మంది ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, జర్నలిస్టులు మరో 6వేల వరకు ఉన్నట్లు అంచనా. హెల్త్ కార్డుల ద్వారా ఆయా వర్గాలు రూ.10లక్షల వరకు వైద్య సేవలను ఉచితంగా పొందే వెసులుబాటు కల్పించింది.



వైద్య పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న దృశ్యం

ప్రత్యేక రోజుల్లో ఆర్థో, గుండె, న్యూరో సేవలు

అతిముఖ్యమైన గుండె, ఆర్థో సేవలు ఇలా ఉన్నాయి. ఆర్థో డాక్టర్ మంగళవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 1 గంటల నుంచి 4గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. గుండె వైద్య నిపుణులు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సేవలను అందిస్తుండగా, న్యూరో డాక్టర్ ప్రతి శుక్రవారం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉద్యోగులకు, రిటైర్డ్‌పర్సన్స్, జర్నలిస్టులకు అందుబాటులో ఉంటున్నారు.



రోగికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

జిల్లా	ఉద్యోగులు	పెన్షనర్లు	మొత్తం
వరంగల్ అర్బన్	13587	18409	31996
వరంగల్ రూరల్	5357	2356	7713
జనగామ	4484	1856	6340
భూపాలపల్లి	6554	1450	8004
మహబూబాబాద్	6769	2008	8777

వీరితో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల మంది జర్నలిస్టులు వెల్‌నెస్ సేవలను అందుకోనున్నారు.

మోకాళ్ల నొప్పులుంటే వచ్చాను



కొద్ది రోజులుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నాను. వారం రోజుల క్రితం వచ్చి ఓపీ చూపెట్టుకుంటే మందులు ఇచ్చారు. అవి అయిపోవడంతో మళ్లీ చూపెట్టుకుందామని వచ్చాను. డాక్టర్లు చాలా చక్కగా ఓపికతో చూస్తున్నారు. వారు రాసిచ్చిన మందులు బాగా పని చేశాయి. అందుకే మళ్లీ తీసుకుందామని వచ్చాను. వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం.

- శ్యాంసుందర్, రిటైర్డ్ ఉద్యోగి, రామన్నపేట

షుగర్ పరీక్షలు చేసుకుందామని..



నా కొడుకు పంతులు నౌకరి చేస్తాడు. మా ఊరి డాక్టర్ షుగర్ ఉందని చెబితే చూపెట్టుకుందామని వచ్చాను. పరీక్షలు చేసేందుకు రక్తం తీసుకున్నారు. రిపోర్టు వచ్చాక మందులు రాసిస్తామని డాక్టర్ చెప్పాడు. ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచిగా ఉంది.

- చిలుకమ్మ, బొడ్లాడ, తొర్రూరు



వెల్‌నెస్ సెంటర్‌లోని ఫార్మసీ

అత్యాధునిక ల్యాబ్ పరికరాలు

ఔట్‌పేషంట్ వైద్య సేవల్లో భాగంగా రోగులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించేందుకు వెల్‌నెస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. డెంగీ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులతో పాటు డయాబెటిక్, థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసేందుకు ల్యాబ్‌ను తీర్చిదిద్దారు. వీటితో పాటు ఎక్సరే, ఈసీజీ సేవలు ఉన్నాయి. త్వరలో టుడీ ఈకో, అల్ట్రాసౌండ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి సురేష్ తెలిపారు.



అత్యాధునిక పరికరాలతో ల్యాబ్



ప్రజావైద్యుడి మృతి

- కేన్సర్‌తో డాక్టర్ విశ్వనాథరావు అకాలమరణం
- అమెరికాలో చికిత్సపొందుతూ కానరానిలోకాలకు..
- కాజీపేటలో విషాదఛాయలు

కాజీపేట/హన్మకొండ కల్చరల్:

కాజీపేటలో 47 ఏళ్లుగా ప్రజావైద్యుడిగా పనిచేస్తున్న ఒడితెలా విశ్వనాథరావు (64) సోమవారం అమెరికాలో అనారోగ్యంతో మృతి చెందారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో 1943లో కమలాదేవి, శ్రీనివాస్‌రావు దంపతులకు జన్మించారు. ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలతో కలిసి పెరిగారు. నీవు తిన్నది నేలపాలు.. పరులకు పెట్టింది నీ పాలు అని చిన్నప్పుడు కన్నవాళ్ల ద్వారా నేర్చుకున్న నీతిసూత్రాన్ని ఇప్పటికి పాటిస్తూ ముందుకుసాగిన డాక్టర్ ఇక లేరని తెలియడంతో బంధుమిత్రులు, కుటుంబసభ్యులు రోధిస్తున్నారు. ఇటీవల కేన్సర్ వ్యాధికి గురైన విశ్వనాథరావు అమెరికాలో కూతురు వద్ద ఉంటూ వైద్యం చేయించుకుంటున్నారు. ఆరోగ్యం కుదుటపడుతున్నట్లు కుటుంబసభ్యులు అనుకుంటున్న క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. రెండు, మూడు రోజుల్లో ఆయన మృతదేహాన్ని కాజీపేటకు తీసుకురానున్నట్లు బంధువులు తెలిపారు.

సేవారంగాల్లో సైతం తనదైన ముద్ర..

కఠోరశ్రమ, అంకితభావం, క్రమశిక్షణ, సేవానిరతి ఆయన నమ్మిన సిద్ధాంతాలు. వైద్యంతో పాటు విద్య, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవారంగాల్లో తనదైన ముద్రవేశారు. ఆయనే డాక్టర్ ఒడితెలా విశ్వనాథరావు. ప్రధానమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కుటుంబంలో ఉన్నా సాదాసీదాగా ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేసే అలవాటును అలవర్చుకున్నారు.

విద్యాభ్యాసం..

అప్పట్లో సింగపూర్ గ్రామంలో చదువుకునేవారు అంతగా లేరు. మూడో తరగతి వరకు పుట్టి పెరిగిన ఊర్లోనే చదువుకుని, ఆ తర్వాత వరంగల్ వచ్చి మర్కజీ, సెయింట్ గ్యాబ్రియల్ ఉన్నత పాఠశాలల్లో ఉన్నత విద్య అభ్యసించారు. ఆ తరువాత కాకతీయ మెడికల్ కాలేజీ(కేఎంసీ)లో డాక్టర్ సీటు వచ్చింది. కన్న ఊరిలో మొదటగా ఎంబీబీఎస్ పూర్తిచేసిన ఘనత విశ్వనాథరావుకే దక్కింది.

ఆధ్యాత్మిక చింతన ఎక్కువే..

వైద్యో నారాయణోహరి అనే సూక్తిని ఆచరిస్తూనే నగరంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమం, ఆలయాల అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతగానో ఉంది. ప్రజలను భక్తిభావం వైపు నడిపించాలనే సంకల్పంతో ఎన్నో ఆలయాల నిర్మాణాలకు చేయూతనందించారు.

విద్యావ్యాప్తికి కృషి..

వైద్యవృత్తి చేపట్టినప్పటి నుంచి పట్టణంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానికులతో కలిసి చేయూతనందిస్తుండేవాడు. అప్పటి మంత్రి పివి రంగా రావుతో చర్చించి పట్టణ పాఠశాలలకు అదనపు తరగతి గదులను నిర్మించడానికి రూ.30లక్షలను మంజూరు చేయించాడు. జిల్లాలో పేరుగాంచిన వరంగల్ పబ్లిక్ స్కూల్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్‌గా కొనసాగాడు.

ఉన్నత బాధ్యతలు..

ప్రజల చేత ముద్దుగా వీవీ అంటూ పిలువబడే విశ్వనాథరావు తన ఆస్పత్రిలో తరచూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించేవారు. 23 ఏళ్లుగా జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఐఎంఐ ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా, రెడ్‌క్రాస్ సొసైటీ మెంబర్‌గా, విశ్వహిందు పరిషత్ జిల్లా కమిటీ బాధ్యుడిగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా, గణేష్ మండలి చైర్మన్, స్థానిక దేవాలయాలకు సలహాదారుడిగా కొనసాగుతున్నారు. వరంగల్ పబ్లిక్ స్కూల్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డెరెక్టర్‌గా ఉన్నారు.

డాక్టర్ లేరని తెలియడంతో..

డాక్టర్ విశ్వనాథరావు కన్నుమూసినట్లుగా తెలియడంతో నగరంలోని ప్రముఖులు ఎందరో కాజీపేటలోని ఆయన ఇంటికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కుటుంబానికి రాజకీయ నేపథ్యం..

మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు బంధువు కావడంతో డాక్టర్ ఒడితెలా విశ్వనాథరావు ఇద్దరు సోదరులు ఒడితెలా రాజేశ్వర్‌రావు, కెప్టెన్ లక్ష్మికాంతరావులకు రాజకీయ సన్నిహితం పెరిగింది. ఇద్దరు అన్నలు ఎంపీలుగా, ఎమ్మెల్సీలుగా, మంత్రులుగా చేసిన అనుభవం ఉంది. ఆయనకు ఆది నుంచి రాజకీయాలంటే గిట్టవు. అందుకే ఎన్నిఒత్తిళ్లు వచ్చినా రాజకీయ వాతావరణానికి ఎప్పుడు దూరంగానే ఉన్నాడు.

స్వతంత్రంగా ఎదగాలనే ఆకాంక్ష..

గ్రామీణ వాతావరణంలోనే ఉన్న కాజీపేటలో ఒక వైద్యుడు కూడా లేని రోజులవి. ప్రజల నాడీ పట్టి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 1970లో ఒక పెంకుటిల్లును అద్దెకు తీసుకుని ప్రాక్టీస్ ప్రారంభించారు. ఏడాది తిరిగే సరికి డాక్టర్ హస్తవాసి మంచిదనే పేరొచ్చింది. తర్వాత ఒక స్థలాన్ని కొనుగోలు చేసి శ్రీరవి నర్సింగ్ హోం పేరుతో ఆస్పత్రిని ప్రారంభించారు.

కుటుంబ నేపథ్యం..

కుమారుడు డా.పవన్‌కుమార్ రేడియాలజిస్ట్, కోడలు సుష్మిత కంటివైద్యనిపుణురాలు, కూతురు లలిత, అల్లుడు నర్సింహారావులు ఇద్దరు వైద్యులే. అమెరికాలో ఉంటూ అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారు. జీవిత భాగస్వామి సులోచన కేయూలో రిటైర్డ్ ప్రొఫెసర్.

కేటీపీపీలో నిలిచిన విద్యుదుత్పత్తి

గణపురం(భూపాలపల్లి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం రెండో దశ 600 మెగావాట్లలో విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. సోమవారం సాయంత్రం ప్రదాన ప్లాంటులోని బాయిలర్ ట్యూబ్ లీకేజీతో విద్యుత్ ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసినట్లు కేటీపీపీ అధికార వర్గాలు తెలిపాయి. త్వరలో మరమ్మతులు పూర్తిచేసి విద్యుత్ ఉత్పత్తిని పునఃప్రారంభిస్తామని కేటీపీపీ సీఈ మంగేష్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి



చిన్నపెల్లి సాంబయ్య మృతదేహం

కమలాపూర్(హుజూరాబాద్): వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని గోపాల్‌పూర్‌కు చెందిన చిన్నపెల్లి సాంబయ్య (40) అనే కౌలు రైతు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సాంబయ్య రెండెకరాల భూమి కౌలుకు తీసుకుని వాగు నీటితో వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే తన కొడుకు, బావమరిదితో కలిసి వరినారుకు నీళ్లు పెట్టేందుకు వాగు వద్దకు వెళ్లాడు. అక్కడ మోటారు పని చేయకపోవడంతో ఫ్యూజు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు సాంబయ్య విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే సాంబయ్యను చికిత్స నిమిత్తం ఆటోలో పరకాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.



సమ్మక్కకు మొక్కుతున్న భక్తులు

వనదేవతలకు మొక్కులు..

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం వనదేవతలను భక్తులు సోమవారం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు మేడారానికి తరలివచ్చారు. ఆడపడుచులు సమ్మక్క గద్దె పక్కన ఉన్న రావిచెట్టుకు ముడుపులు కట్టారు. కోరిన కోరికలను తీర్చాలని వరాల తల్లులకు మొక్కుకున్నారు.



గంట కొడుతున్న భక్తులు

మేడారం ముచ్చట్లు


అమ్మలకు వెలుగులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం జాతర సందర్భంగా సమ్మక్క–సారలమ్మ ఆలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మేరకు సోమవారం వనదేవతల గద్దెల ప్రాంగణంలో వెలుగుల కోసం విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయం ప్రాంగణం సాలహారం చుట్టూ తొమ్మిది దిక్కుల ఒక్కొక్క స్టాండ్‌కు 17 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర సమీపిస్తున్న తరుణంలో సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా మేడారానికి భక్తులు తరలిరానున్నందునా సౌకర్యాలు కల్పించేందుకు ఆలయంలో ఏర్పాట్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎండోమెంట్ ఏఈఈ దుర్గప్రసాద్ ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు.

పారిశుద్ధ్య పనులు షురూ..

జాతర సందర్భంగా మేడారంలో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు షురువయ్యాయి. ఇటీవల ఊరట్టం గ్రామపంచాయతీ అధికారులు స్థానిక కూలీలతో పారిశుద్ధ్య పనులు చేయించగా వారం రోజుల నుంచి మేడారానికి భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో రాజమండ్రి నుంచి ప్రస్తుతం 40 మంది పారిశుద్ధ్య కార్మికులను తీసుకువచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు గద్దెల పరిసరాల్లో, జంపన్నవాగు స్నానఘట్టాలపై చెత్తాచెదారం తొలగిస్తున్నారు. మేడారంలో ఎప్పటికప్పుడు కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించేందుకు స్థానిక ఊరట్టం పంచాయతీ కార్యదర్శి సుభాహనొద్దీన్‌తో పాటు మరో ఏడుగురు పంచాయతీ కార్యదర్శులను నియమించారు. జాతరకు నెల రోజుల ముందునుంచే మేడారంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడడంతో అధికారుల తీరును భక్తులు మెచ్చుకుంటున్నారు.

సాలహారం చుట్టూ హైమాస్ట్ విద్యుత్ లైట్లు



ఆలయం సాలహారం చుట్టూ హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేస్తున్న ఎలక్ట్రీషియన్లు



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.


సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..

ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

❖ నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.

❖ 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.

❖ 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.

❖ ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.

❖ 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనులకు కిలోకు రూ.140

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.



నూతన సంబురం


హసన్‌పర్తి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్


కాజీపేట అర్బన్: న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న రెడ్‌క్రాస్ బాధ్యులు


కేయూ క్యాంపస్: కేయూ గేట్ వద్ద..

నూతన సంవత్సర వేడుకలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వీధివీధినా, గ్రామగ్రామాన 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు జరుపుకున్నారు. యువతీ యువకులు నృత్యాలతో అలరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కేక్ కటింగ్‌లు చేశారు. ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. మహిళలు ఇంటి ముంగిట్లో రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


వరంగల్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం


మడికొండ: కేక్ కట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ అజయ్


విద్యారణ్యపురి: ఒయాసిస్ అనాథాశ్రమంలో..


కాజీపేట: చిరువ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో..

ఇంటర్వ్యూ

అంశం: ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి

వీరభద్రనాయక్
ఎంఈఓ, కాజీపేట



కాజీపేట:

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి?

జవాబు: నగరం పరిధిలోని నాలుగు మండలాలను పర్యవేక్షిస్తున్నాను. వరంగల్, హన్మకొండ, ఖిలావరంగల్, కాజీపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాను.

ప్రశ్న: ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నాం. ప్రధానోపాధ్యాయులతో త్వరలో సమావేశం ఉంది.

ప్రశ్న: మధ్యాహ్న భోజన కార్మికులకు డబ్బులు చెల్లిస్తున్నారా?

జవాబు: మండలంలో పలు గ్రామాల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు నెలనెలా డబ్బులు చెల్లిస్తున్నాం. నవంబర్ నెల వరకు ఇచ్చేశాం. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందేలా చూస్తున్నాం.

ప్రశ్న: పాఠశాలలను తనిఖీ చేస్తున్నారా?

జవాబు: మండలంలో పాఠశాలలను వారం వారం తనిఖీ చేస్తున్నాం. విద్యార్థులను పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.

విశ్వనాథరావు మృతికి సంతాపం


విశ్వనాథరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు


విశ్వనాథరావు (ఫైల్) →

కాజీపేట అర్బన్:

కాజీపేటకు చెందిన ప్రముఖ వైద్యుడు విశ్వనాథరావు సోమవారం మృతిచెందడంతో ఓసీ సంఘాల సమాఖ్య సంతాపం తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోదరుడైన విశ్వనాథరావు ఇటీవల హన్మకొండలో నిర్వహించిన ఓసీ ఐకాస సంఘాల కదనభేరి మహాగర్జన సభ విజయవంతానికి ఎంతో కృషి చేసినట్లు ఓసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, పెండ్యాల కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

అఖిలపక్షం నాయకుల నివాళి..

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో సోమవారం రాత్రి డాక్టర్ విశ్వనాథరావు మృతికి సంతాపంగా స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి, అఖిలపక్షం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జక్కుల రవీందర్, నార్లగిరి రామలింగం, మేకల ఉపేందర్, పి.మనోహర్, కొత్త రవి, బాబురావు, నవీన్‌కుమార్, దొంగల కుమార్, శ్రీనివాస్, ఎన్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గంగు ఉపేంద్రశర్మ సంతాపం..

హన్మకొండ కల్చరల్: డాక్టర్ విశ్వనాథరావు మృతితో బ్రాహ్మణ సమాజం గొప్ప బంధువును కోల్పోయిందని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు, తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. పేద బ్రాహ్మణులను ఆదుకోవడానికి నిరంతరం శ్రమించారని ఆయన అన్నారు. అనంతరం విశ్వనాథరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

న్యూస్ బాక్స్

పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రొఫెసర్ నర్సింహారావు


దీక్షా శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ నర్సింహారావు

కేయూ క్యాంపస్: కేయూలోని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రొఫెసర్ నర్సింహారావు డిమాండ్‌చేశారు. పార్ట్‌టైం అధ్యాపకులు చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారంతో 47వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను నర్సింహారావు ప్రారంభించి సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు తిరుపతిరాజ్, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, బాధ్యులు సోల్తి కిరణ్‌గౌడ్, జయప్రకాశ్, రాణి, రాజేంద్రప్రసాద్, రామ్మోహన్, సదానందం పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం


ప్రచారం చేస్తున్న రావు పద్మ

కాజీపేట: నగరంలోని 44వ డివిజన్‌లో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సంతోష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంతోష్‌రెడ్డి గెలిస్తే నగరానికి అదనపు నిధులను మంజూరు చేయిస్తామంటూ ప్రచారం చేశారు.

తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి


కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న తాపీమేస్త్రీలు

భీమారం: తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ అన్నారు. 46వ డివిజన్ గోపాలపురంలోని ఆదర్శ తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తాపీమేస్త్రీలకు స్థలం అందుబాటులో ఉన్నట్లయితే కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు సుధాకర్, అధ్యక్షుడు భిక్షపతి, స్వామి, కృష్ణ, కోటేశ్వర్, ఐలేశ్వర్ పాల్గొన్నారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.



4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?

A. Nicotine and Pyrethroids.

iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative

A. Fruits and flowers

iv) Name the alkaloid which is used to prevent malaria.

A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

- » Father's or mother's son: Brother
- » Father's or mother's daughter: Sister
- » Father's or mother's father: Grandfather
- » Father's or mother's mother: Grandmother
- » Father's or mother's brother: Uncle
- » Father's or mother's sister: Aunt
- » Uncle's or aunt's son or daughter: Cousin
- » Brother's or sister's son: Nephew
- » Brother's or sister's daughter: Niece
- » Brother's wife: Sister-in-law
- » Sister's husband: Brother-in-law
- » Son's or daughter's son: Grandson
- » Son's or daughter's daughter: Granddaughter
- » Son's wife: Daughter-in-law
- » Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) | Parent
Child | | Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).



BANK
POs, Clerks
Special
Reasoning

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4


7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2

9) T is the grandmother of Q. ***Ans:*** 1


10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4



నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి రంగులు వేయండి










ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



రామప్పలో భక్తజన సందోహం



రామలింగేశ్వరుడి దర్శనం కోసం వేచి చూస్తున్న భక్తులు



నంది విగ్రహం వద్ద భక్తుల సందడి

వెంకటాపురం(ఎం): వెంకటాపురం మండలంలోని చరిత్రాత్మక రామప్ప దేవాలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రైవేట్ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం కూడా సెలవుదినం కావడంతో మేడారంను సందర్శించే ప్రజలు కూడా రామప్పకు రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రామలింగేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులకు సుమారు 40 నిమిషాలు పట్టింది. భక్తులు రుద్రేశ్వరుడికి అభిషేకాలు, అర్చన పూజలు నిర్వహించేందుకు పోటీపడగా ఆలయ సిబ్బంది క్యూలైన్ ద్వారా ఆలయంలోకి పంపించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఉమాశంకర్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్‌కుమార్ ఆలయ శిల్పకళా సంపద గురించి భక్తులకు వివరించారు.



ఫాతిమానగర్‌లో ప్రత్యేక ప్రార్థనలు

కాజీపేట: ఫాతిమానగర్‌లో ఆదివారం రాత్రి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు ఘనంగా జరిగాయి. కుల, మతాలకు అతీతంగా మత పెద్దలు ప్రార్థనలు జరిపిన అనంతరం సీపీ కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బిషప్ ఉడుమల బాల, ఏసీపీ సత్యనారాయణ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఉయ్యాల వంతెనపై కిక్కిరిసిన పర్యాటకులు



లక్నవరంలో సందడి..

లక్నవరం సరస్సు వద్ద సోమవారం న్యూ ఇయర్ జోష్ కనిపించింది. నూతన సంవత్సరం సందర్భంగా పర్యాటకులు పలు జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. పెద్దఎత్తున వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురు కాకుండా అటవీశాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. జింకలపార్కు వద్దే వాహనాలను నిలిపివేశారు. దీంతో సుమారు 2 కిలోమీటర్ల మేర పర్యాటకులు నడిచి వెళ్లి లక్నవరం అందాలను తిలకించారు. వేలాడే వంతెనపై పర్యాటకులు కిక్కిరిసిపోయారు. సాయంత్రం పర్యాటకులు ఒక్కసారిగా తిరుగు ప్రయాణం కావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

- గోవిందరావుపేట

న్యూ ఇయర్ జోష్..

- దేవాలయాల్లో భక్తుల రద్దీ
- యువతలో వెల్లివిరిసిన ఆనందం

నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం నుంచి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చారిత్రాత్మక రుద్రేశ్వరస్వామి వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, సిద్ధేశ్వరదేవాలయం, హన్మకొండలోని షిర్డీసాయినాథ దేవాలయం, ఎక్సైజ్‌కాలనీలోని శ్రీవేంటేశ్వరస్వామి వారి దేవాలయం, వరంగల్‌లోని శ్రీదుర్గేశ్వరస్వామి వారి దేవాలయం తదితర ఆలయాలను వేలాదిమంది భక్తులు దర్శించారు. - హన్మకొండ కల్చరల్



రుద్రేశ్వరుడికి పూజలు చేస్తున్న భక్తులు



ఐనవోలు కస్తూర్బా బాలికల పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



భద్రకాళి దేవాలయంలో క్యూలో నిల్చొన్న భక్తులు



భద్రకాళి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వేయిస్తంభాల దేవాలయంలో బారులుదీరిన భక్తులు



సీపీ సుధీర్‌బాబు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి నిర్మల

ప్రభాత సూర్యుడికి ప్రణామం

వెంకటాపురం(ఎం): స్వచ్ఛమైన మంచుతెరలను దాటుకుంటు ప్రభాకరుడి వెచ్చటి ప్రభాత కిరణాలు ఏజెన్సీ పల్లెలను తాకిన సుందర దృశ్యం సోమవారం ఉదయం ఆవిష్కృతమైంది. భానుడి కిరణాలతో పరవశించిన పక్షులు కిలకిలా రావాలతో పైకి ఎగిరిపోతుండగా, పచ్చని పంట చేన్లపై ఉన్న మంచు బిందువులు సూర్య కిరణాలతో అరుణవర్ణాన్ని అద్దుకున్నాయి. నూతన సంవత్సరం రోజు మండల కేంద్ర శివారులో భానుడి సుందరంగా కనిపించడంతో చూపరులు ముగ్ధులయ్యారు. ఆ దృశ్యాలను సాక్షి క్లిక్ మనిపించింది.



ఇగ్నోలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

రామన్నపేట: వరంగల్ లాల్‌బహదూర్ కళాశాలలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) స్టడీసెంటర్‌లో వివిధ కోర్సుల్లో ఈ నెల 31వ తేదీలోగా ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆరుణ డీహెచ్ రావు తెలిపారు. ఇగ్నోలో సర్టిఫికెట్ డిప్లొమా, పీజీ డిప్లొమా, డిగ్రీ, పిజీ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు పొందవచ్చని సూచించారు.

నిబంధనలకు నీళ్లు..

ఖిలా వరంగల్: వాహనాలకు కీలకమైన నంబర్ ప్లేట్లను తమ ఇష్టానికి అనుగుణంగా మార్చేస్తున్నారు కొందరు వాహనదారులు. వాహనానికి గుర్తింపుతోపాటు వాహనదారుల చిరునామా తెలిపే నంబర్ ప్లేట్ల నిబంధనల ఉల్లంఘన పరాకాష్టకు చేరింది. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులే ఇలా చేస్తున్నారు. ఈ నంబర్ ప్లేట్లతో ప్రమాదాల సమయంలో క్షతగాత్రుల వివరాలు సేకరించేందుకు పోలీసులకు ఇబ్బందిగా మారుతోంది.

అంకెలు ఉండాల్సిన చోట అభిమాన నటుడి లేదా నాయకుడి బొమ్మ ఉంటోంది. ఇంకా అయితే ఆ వాహనదారుడి ముద్దు పేరు లేదా వారు సభ్యులుగా ఉన్న రాజకీయ పార్టీ చిహ్నం ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనంబర్ ప్లేట్లను ఇలా నిబంధనలకు విరుద్ధంగా మార్చేస్తున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో నగరంలో ఎక్కువైంది. నంబర్ ప్లేట్లు సక్రమంగా లేకుంటే తనిఖీలు చేసి గుర్తింపు కార్డులను పరిశీలించాల్సిన పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నచ్చిన విధంగా వాహనాల నంబర్ ప్లేట్లు

- అంకెలు ఉండాల్సిన చోట బొమ్మలు, పేర్లు
- ప్రమాదాల సమయంలో కానరాని నంబర్లు
- పోలీసులకు సమస్యగా మారిన తీరు

నంబరు ప్లేట్ల నిబంధనలు ఇలా..

రవాణా శాఖ సూచించిన హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ తప్పనిసరిగా వాహనానికి ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ బిగించే విధానం ఇలా ఉండాలి. వాహనం వెనుక రెండు వరుసల్లో సంఖ్యను వేయాలి. వాహనం ముందు భాగంలో నంబర్ ప్లేట్లపై అక్షరాలు 30 మిల్లీమీటర్ల ఎత్తు, నంబర్లు 35 మిల్లీమీటర్ల ఎత్తు, 7 మిల్లీమీటర్ల మందం కలిగి, అంకెల మధ్య 5 మిల్లీమీటర్ల దూరం ఉంటుంది. వెనుక బోర్డుపై అంకెల్లో 40 మిల్లీమీట్లర్ల ఎత్తు, 7 మిల్లీమీటర్ల మందంతో అంకెల మధ్య 5 మిల్లీమీటర్లమీ దూరం ఉంటుంది. వాహన సామర్థ్యాన్ని బట్టి నంబర్ బోర్డు కొలతలు ఉంటాయి. యంత్ర సామర్థ్యం 70 సీసీ లోపు వాహనాలపై ప్రతి అంకె 15 మిమీ ఎత్తు, 25 మిమీ మందం, అంకెల మధ్య 25 మిమీ దూరం ఉండాలి. వ్యక్తి గత వాహనాల నంబర్ బోర్డు పూర్తిగా తెలుపు రంగులో ఉండాలి. అక్షరాలు మాత్రం నలుపు రంగులో ఉండాలి. రవాణా చేసే వాహనాలు, అద్దె ప్రాతిపదికన నడిచే వాహనాలకు నంబర్ ప్లేట్లు పూర్తిగా పసుపు రంగులో ఉండి, నలుపు అక్షరాలు ఉండాలి.

ప్రయోజనాలివి..

వాహనం ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, దర్యాప్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వాహనం చోరీకి గురైతే పోలీసు నిఘా, సీసీ కెమెరాలతో ప్రయాణించే మార్గం గుర్తించి స్వాధీనం పరుచుకునే అవకాశం ఎక్కువగా ఉంటోంది. కొత్త నంబరు ప్లేట్లపై పూర్తిస్థాయిలో సమాచారం లభ్యమవుతుంది. హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్‌ను తొలగించి, నచ్చిన తీరులో నంబర్ ప్లేట్‌ను బిగిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు స్పష్టత లేకపోవడం వల్ల ఆచూకీ తెలుసుకోవడం కష్టమవుతుందని పోలీసులు చెబుతున్నారు.



నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నంబర్ ప్లేట్

నిబంధనలు పాటించాలి..



నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటాం. అపరాధ రుసుం వసూలు చేస్తాం. పలుమార్లు ఈతప్పిదం గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. రవాణాశాఖ సూచించిన విధంగా వాహనాలపై నంబరు ప్లేట్లు ఉండాలి. హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను తొలగించి నచ్చిన నంబర్ ప్లేట్ బిగించడం నేరంగానే పరిగణిస్తాం. నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. – కంచె వేణు, ఎంవీఐ వరంగల్

నేడు 'శ్వేతార్క'లో చిత్రాన్నపూజ

కాజీపేట: పట్టణంలోని శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో మంగళవారం సహాస్రాధిక రుచికర చిత్రాన్న పూజ (పులిహోరతో) నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు ఐనవోలు అనంతమల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో 17 ఏళ్లుగా జనవరి మొదటి మంగళవారం చిత్రన్న పూజ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 1000కిలోలకు పైగా పులిహోరను భక్తులు ఆయా ఇళ్లలో తయారు చేసుకుని తెచ్చిన పులిహోరను శ్వేతార్కుడికి నైవేద్యంగా సమర్పిం చడం ఏడాదిలో ఒక్కసారే జరుగుతుంది.

ఏర్పాట్లు పూర్తి ..

చిత్రన్నపూజ మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నుల పండువగా ప్రారంభమవుతుంది. ఈ పూజలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని భక్తులు భారీగా హాజరుకానున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఉచితంగా ఆలయ నిర్వాహకులు పట్టణంలో భోజన, వసతి సౌకర్యాలను కల్పించారు. ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

GREATER WARANGAL

సాక్షి గ్రేటర్ వరంగల్ I

మంగళవారం 2-1-2018 www.sakshi.com

ఇక కుదరదు..

అక్రమ నిర్మాణాలు చేపడితే ఆన్‌లైన్ నోటీసులు

- జీడబ్ల్యూఎంసీ వెబ్‌సైట్‌లో 178 భవనాల వివరాలు
- ప్రత్యేక దృష్టి సారించిన గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజా

వరంగల్ అర్బన్: అనుమతి లేకుండా కొత్త భవనం నిర్మిస్తున్నారా..అయితే ఆన్‌లైన్ ద్వారా నోటీసులు వస్తాయి జాగ్రత్త సుమా.ఇక నుంచి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాల లిస్టును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పారదర్శకతను పాటించేందుకు..అనుమతి లేని భవన నిర్మాణాల భరతం పట్టేందుకు గ్రేటర్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలు సైతం నిర్వహిస్తున్నారు. దీంతో భవన నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

వరంగల్ మహానగరం రోజురోజుకు విస్తరిస్తోంది. 58 డివిజన్ల పరిధిలో అనుమతి లేని భవన నిర్మాణాలు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయి.

ఇన్నాళ్లు అనుమతి ఉన్నా లేకున్నా భవన నిర్మాణాలు చేపట్టి కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టేవారు.. కానీ, ఇప్పుడలా కాదు.. నేరుగా ఆన్‌లైన్ నుంచి నోటీసు వస్తుంది. కార్పొరేటర్లు, అధికారులు కుమ్మక్కై భవన నిర్మాణదారుల నుంచి డబ్బులు వసూలు చేసే దందాకు అడ్డుకట్ట పడనుంది.



నిబంధనలు కఠినతరం..

గత ఏడాది జూన్ నుంచి కొత్తగా డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం(డీపీఎంఎస్), ఆన్‌లైన్ బిల్డింగ్ అప్లికేషన్ విధానం ద్వారా ఇళ్ల అనుమతి ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా జరిగే ఈ ప్రక్రియలో భవన అనుమతుల కోసం నెలల తరబడి తిరగాల్సి వస్తోంది. సకాలంలో భవన నిర్మాణ అనుమతులు రాక, నిబంధనలు కఠినతరంగా ఉండడం, నిర్మాణదారుడి వద్ద సరైన పత్రాలు రాక 80 శాతం భవన నిర్మాణ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒకవైపు డీపీఎంఎస్ విధానం కొర్రీలు, సకాలంలో అనుమతులు జారీ కాక, మరోవైపు సరైన పత్రాలు రాక ఎలాంటి అనుమతి లేకుండానే నగరంలో పెద్ద మొత్తంలో నిర్మాణాలు జరుగుతున్నాయి.

కొందరు కార్పొరేటర్ల దందా..

అనుమతులు లేకుండా భవనాలు నిర్మాణం చేస్తుంటే కొంతమంది కార్పొరేటర్లు వారి వారి డివిజన్లలో ఇదే అదనుగా భావించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. తమ డివిజన్‌లో ప్రహరీ, కొత్త భవనం, లేదాపై అంతస్తు, అనుమతి తీసుకున్నా..ఇలా నిర్మాణమేదైనా కాసులు చెల్లించాల్సిందేనని జులుం చేస్తున్నారు. ముందస్తుగా కలిసి అనుకుంతా ముట్టజెప్పితే సరే లేదంటే. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేయడం, నోటీసులు జారీ చేయించడం చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొందరు కార్పొరేటర్లు ముందస్తుగా డివిజన్లలో కట్టడాలను గుర్తించడం, తదుపరి చైన్‌మన్‌లను పంపించడం, ఒకవేళ కార్పొరేటర్‌కు సంబంధం లేకుండా నోటీసులు జారీ చేస్తే ఎలా? నోటీసు జారీ చేస్తావంటూ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతోంది. కొన్ని డివిజన్లలో పాలు, నీళ్ల అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ క్షేత్రస్థాయి అధికారులు ఈ వ్యవహారంలో కలిసి సాగుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా అనధికార కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. తాజాగా ఆన్‌లైన్ నోటీసులతో భవన నిర్మాణదారులకు కంటిమీద కునుకు కరువైంది. రోజు నగరంలో ఏదో ఒక చోట టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కూల్చివేతలు చేపట్టడంతో నిర్మాణదారులు ఆందోళన చెందుతున్నారు.

అనుమతి లేని నిర్మాణాలను కట్టడి చేసేందుకే..

58 డివిజన్‌లలో అనుమతి లేని భవన నిర్మాణాలను గుర్తించి కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకుంటాం. గతంలో మ్యానువల్‌గా అనుమతి లేని భవనాలకు నోటీసులు జారీ చేయడం వల్ల లెక్క పత్రం ఉండేది కాదు. ఆన్‌లైన్ రికార్డుతో పారదర్శకత ఎప్పుడైనా, ఎవరైనా తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది. అనుమతి లేని భవనాలను కట్టడం చేస్తాం.

– శ్యాం కుమార్,
గ్రేటర్ ఇన్‌చార్జి సిటీ ప్లానర్

వారం రోజులకు నోటీసులు

గ్రేటర్ పరిధిలోని కమిషనర్ శ్రుతిఓజా కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. అనుమతి లేని నిర్మాణాలపై చర్యల్లో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కాకి లెక్కలతో కాలం వెళ్లదీస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో 58 డివిజన్లలో కొనసాగుతున్న భవన నిర్మాణాల వివరాలను 'ఆన్‌లైన్'లో నమోదు చేయాలని ఇటీవల కమిషనర్ శ్రుతిఓజా ఆదేశించారు. ఇప్పటివరకు అనుమతి లేకుండా నిర్మాణంలో ఉన్న 178 భవనాల ఫొటోలు, చిరునామాలతో సహా 'జీడబ్ల్యూఎంసీ'కి చెందిన వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఏడు రోజుల్లో మొదటి నోటీసు, మరో ఏడు రోజుల వ్యవధిలో రెండో నోటీసు జారీ చేస్తున్నారు. ఈ నోటీసులే కాకుండా కమిషనర్ ఒక రోజుతో కూడిన స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తారు. నేలమట్టం చేయడమో లేక ప్రాసిక్యూషన్ ఇస్తారు. కమిషనర్ నిర్ణయంతో ఆధార పడి ఉంటుంది. ఆన్‌లైన్ నోటీసుల ద్వారా ఇటీవల నగరంలోని 20 ప్రాంతాల్లో నిర్మాణాలను కూల్చివేశారు. మరో 20 వరకు కూల్చివేతకు కమిషనర్ ద్వారా అనుమతి తీసుకున్నారు. అనుమతి లేని భవనాల ఆన్‌లైన్ నమోదుపై గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజా తనిఖీలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీల క్రమంలో ఏదైనా ఒక భవనం నిర్మాణంలో ఉంటే నోటీసులు జారీ చేశారా? అని ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్నారు. అనుమతి లేని భవనాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వల్ల ఇటీవల ఓ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు.

విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానం



చిన్నారులకు బెల్ట్‌లు ప్రదానం చేస్తున్న రాజేందర్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా: వరంగల్ మహబూబియా హైస్కూల్‌లో విద్యార్థులకు సోమవారం కరాటే బెల్టుల ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు. ఎండీ.యాకుబ్‌పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, బీసీసెల్ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆయూబ్, పాఠశాల కార్యదర్శి విజయ్ భాస్కర్‌రావు, మాజీ కార్పొరేటర్ మహిముద్, కరాటే మాస్టర్లు చంద్రశేఖర్, సురేష్, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

అతిథి కి 'మెడికోల' వితరణ



మానసిక వికలాంగులతో కేఎంసీ విద్యార్థులు

హన్మకొండ చౌరస్తా: హన్మకొండ రెడ్డికాలనీలో గల అతిథి మనోవికాస కేంద్రంలో సోమవారం కాకతీయ మెడికల్ కళాశాల 2016 బ్యాచ్ విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగ విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం పిల్లల కోసం రూ.24వేలు విరాళంగా అందజేశారు. త్వరలో వరంగల్ లో ఏర్పాటు చేయనున్న మానసిక వ్యాధిగ్రస్తుల ఆస్పత్రికి అతిథిని దత్తత తీసుకుంటామని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో కేఎంసీ పీడీ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, అతిథి కేంద్రం నిర్వాహకురాలు సుజాత, కేఎంసీ విద్యార్థులు సాయిమిత్ర, వాకబ్, సాయిచందర్, ఉత్తమ్‌కుమార్, అరవింద్, సుష్మ, సుమారు 150మంది పాల్గొన్నారు.

అర్చక సమాఖ్య డైరీని ఆవిష్కరించిన సీఎం



అర్చక సమాఖ్య డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్

హన్మకొండ కల్చరల్: తెలంగాణ అర్చక సమాఖ్య డైరీని హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రగతిభవన్‌లో సోమవారం సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ, జీఓ 577 ప్రకారం 2015 పీఆర్సీని అనుసరించి కొంతమందికి మాత్రమే కొత్తగా ప్రకటించిన పేస్కేల్ వేతనాలు అందుతున్నాయని తెలిపారు. 2005 తరువాత ఉద్యోగంలో చేరిన వారికి వర్తించే విధంగా నిర్ణయం తీసుకోవాలని ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసి దేవాలయాల వ్యవస్థను కాపాడాలని కోరుతూ విజ్ఞాపన పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో గంగు ఉపేంద్రశర్మతో పాటు సమాఖ్య గౌరవాధ్యక్షులు భాస్కరభట్ల రామశర్మ, అర్చక సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షకార్యదర్శులు గట్టు శ్రీనివాసాచార్యులు, రాజేశ్వరశర్మ, ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆర్. సంజీవరావు తదితరులు ఉన్నారు.

కోటలో పర్యాటకుల సందడి..





ఖిలా వరంగల్: చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందిన కాకతీయుల రాజధాని ఖిలావరంగల్ కోటకు సోమవారం భారీగా సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో మధ్యకోట శిల్పాల ప్రాంగణం పర్యాటకులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా ఇతర జిల్లాలు, రాష్ట్రాల పర్యాటకులు, నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అద్భుతమైన శిల్ప సౌందర్యాలను తిలకించారు.. కోటలోని స్వయంభు శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో పర్యాటకలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శిల్పాల ప్రాంగణంలోని శిల్ప సంపద, ఖుషిమాహాల్, ఏకశిల గుట్ట, రాతి మట్టికోట అందాలను తిలకించారు.

అయ్యప్పకు ఘనంగా అభిషేకం

కరీమాబాద్‌లో మహాపడి పూజ

కరీమాబాద్: 'శబరి గిరీశా..అయ్యప్పా నీ నామమెంతో మధురం..నీ రూపమెంతో మహిమాన్వితం..'అంటూ భక్తుల, అయ్యప్ప స్వాముల భజనలతో నగరంలోని కరీమాబాద్ ప్రాంతం మారు మ్రోగింది. శ్రీ కాశీవిశ్వేశ్వర అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం బొమ్మలగుడిలో మహాపడి పూజ 108 కలశాలతో అర్చకులు వెలిదె ప్రదీప్‌శర్మ వైభవంగా నిర్వహించారు. ఉర్సు, కరీమాబాద్, రంగశాయిపేట, వరంగల్ ప్రాంతాలనుంచి అయ్యప్పస్వాములు, భక్తులు వందలాదిగా వచ్చి పడిపూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా అన్నదానం నిర్వహించారు. పడిపూజకు మాజీ ఎంపీ, టీఆర్ఎస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గుండు సుధారాణి–ప్రభాకర్ దంపతులు హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మిని రాజేందర్, గురుస్వాములు మాడిశెట్టి మురళి, కోదాటి శ్యాంసుందర్, తోట చుక్కయ్య, పవుడాల సంపత్, వొగిలిశెట్టి ప్రవీణ్, శ్రీధర్, సతీష్, యశ్వంత్, కొంరెల్లి, రవి, కార్పొరేటర్ మేడిది రజిత, వొగిలిశెట్టి అనిల్, వంచనగిరి శంకర్, శివమూర్తి, నాగమణి, మేడిది మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



కరీమాబాద్: స్వామివారికి అభిషేకం చేస్తున్న దృశ్యం



వరంగల్: పడిపూజలో పాల్గొన్న శ్రీనివాస్

కొత్తవాడలో..

వరంగల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని కొత్తవాడలో సోమవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ గురుస్వామి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి మహా అభిషేకాలు, సహస్రనామార్చనలతో ప్రత్యేక పూలు, దీపాలంకరణలతో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పనామస్మరణ జరిపారు. ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అయ్యప్పస్వాములకు, ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు టి.రమేష్‌బాబు, యెలుగం సత్యనారాయణ, జారతి రమేష్, బస్వరాజు కుమార్, దామెర సర్వేష్, గోపి, మణి, చిప్ప వెంకటేశ్వర్లు, భక్త మండలి నిర్వాహకులు అడిగొప్పు సంపత్, దువ్వల రాజేందర్, ట్యాంకర్ రవి, కూరపాటి సంపత్, రాజమల్లు, శోభా, చిట్టిమళ్ల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక వికాసం



సీవీవీ పంచలోహ విగ్రహానికి పుష్పాభిషేకం దృశ్యం



హాజరైన యోగా సాధకులు

మాస్టర్ యోగా గురువు హనుమంతరావు

ఖిలా వరంగల్: సీవీవీ యోగా సాధనతో మానవుడికి శారీరకంగానే కాకుండా మానసిక వికాసానికి దోహదపడుతాయని, యోగా అభ్యసనంతో పలు రకాల దీర్ఘకాలిక రోగాల మటుమాయమవుతాయని మాస్టర్ సీవీవీ యోగా గురువు మాస్టర్ డీవీ.హనుమంతరావు అన్నారు. వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం శివనగర్‌లోని మాస్టర్ సీవీవీ యోగా క్షేత్రంలో సోమవారం డీవీ హనుమంతరావు ఆధ్వర్యంలో సీవీవీ పంచలోహ విగ్రహానికి పుష్పాలు, సుగంధద్రవ్యాలతో అభిషేకాలు, ప్రత్యేక యోగా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా హనుమంతరావు మాట్లాడారు. యోగాతో మానవ శరీరంలోని నాడీ మండల క్షేత్రములు, 72వేల నాడులు, నరాలు పనిచేస్తాయని చెప్పారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందుతారని తెలిపారు. సీవీవీ యోగా క్షేత్రంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 1వ తేదీ సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, ప్రాంతాల సాధకులు డాక్టర్. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పీవీ. సుబ్బారావు, చిట్టిమల్ల రమేష్, శ్రీనివాస్, బొల్లం యాదగిరి, శేషగిరిరావు, మురళీ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్‌కు ప్రతిభా పురస్కారం



రవికుమార్‌కు ప్రతిభా పురస్కారం అందజేస్తున్న సంఘం బాధ్యులు

కాజీపేట అర్బన్: వరంగల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి కనుకుంట్ల రవికుమార్‌కు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. సంఘానికి చేస్తున్న సేవలను గుర్తించి సంఘం బాధ్యులు అభినందించారు. సంఘం అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. డిప్యూటీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, వేములవాడ మున్నూరుకాపు సంఘం చైర్మన్ దేవయ్య, కార్యదర్శి సోమారపు అరుణ్, కోల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సర కోలాహలం

సర్వ మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న సీపీ సుధీర్‌బాబు



పోలీస్ కమిషనరేట్‌లో

హన్మకొండ చౌరస్తా: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీ జీ సుధీర్‌బాబును పోలీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్వమతాల పెద్దలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ల డీసీపీలు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి అదనపు డీసీపీ లు పూజ, మురళీధర్‌తో పాటు ఏసీపీ లు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, ఎస్సైలు పాల్గొన్నారు.



మేయర్‌కు శుభాకాంక్షల వెల్లువ

ఖిలా వరంగల్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోర్టు రోడ్డులోని మేయర్ క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ నన్నపునేని నరేందర్‌ను సోమవారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్‌ను కలిసిన వారిలో కార్పొరేషన్ అధికారులు, మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసిక వికలాంగ పిల్లలు, ఇంజినీరింగ్ సిబ్బంది, ఆర్టీసీ యూనియన్ నేతలు, 7వ డివిజన్ కార్పొరేటర్ కేడల పద్మ, 5వ డివిజన్ కార్పొరేటర్ పసునూటి స్వర్ణలత, నగరపాలక అధికారులు, సిబ్బంది ఉన్నారు.

జైలు ఆవరణలోని పెట్రోల్ పంపు ఔట్‌లెట్‌లో న్యూ ఇయర్ వేడుకలు



వరంగల్ సెంట్రల్ జైలులో..

వరంగల్: వరంగల్ సెంట్రల్‌జైలుతో పాటు జైలు ఆవరణలో ఉన్న పెట్రోల్ పంపులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ ఎన్.మురళీబాబు కేక్‌ను కట్ చేసి సిబ్బందికి, ఖైదీలను అందించారు.అనంతరం ఖైదీలు, సిబ్బంది ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలు సూపరింటెండెంట్ జీఎం.శ్రీనివాస్, జైలర్లు నిరంజన్‌రెడ్డి, నర్సింహస్వామి, సక్రు, అరుణ్‌కుమార్, డిప్యూటీ జైలర్లు ఆర్.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, ఎం.శ్రీధర్, కె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

హన్మకొండలో సీఎండీని అభినందిస్తున్న ఉద్యోగ సంఘాల బాధ్యులు



ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో..

కాజీపేట: హన్మకొండ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సంస్థ చైర్మన్, ఎండీ అన్నమనేని గోపాల్‌రావు ఉద్యోగ సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడారు. ఈ రోజు రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తూ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఉద్యోగులు స్వీట్లను పంపిణీ చేసుకొని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



మైక్రోషారోన్ ఎలివేటర్స్‌లో సంబురాలు

హన్మకొండ చౌరస్తా: హన్మకొండలోని బాలసముద్రంలో గల మైక్రో షారోన్ ఎలివేటర్స్ లిఫ్ట్ కంపెనీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ఎండీ డీఎల్. మూర్తి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. వరంగల్, కరీంనగర్, మంచిర్యాల, కొత్తగూడెం, హైదరాబాద్ జిల్లాల్లో గల తమ కస్టమర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి డ్రెస్‌కోడ్ దుస్తులను, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రొప్రైటర్ జానకి, మేనేజర్ అసార్, దామోదర్, సంధ్యారాణి, మానస, రమేష్, మహేష్, ప్రశాంత్, గణపతి, వెంకట్, శ్రీధర్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ బాధ్యుల శుభాకాంక్షలు

జేసీని కలిసిన ఉద్యోగ సంఘాల నేతలు

కాజీపేట అర్బన్: వరంగల్ అర్బన్ జిల్లా జాయింట్ కలెక్టర్ దయానంద్‌ను సోమవారం ఉద్యోగ సంఘాల నేతలు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోల రాజేష్‌కుమార్, పుల్లూరు వేణుగోపాల్, కత్తి రమేష్, శ్యాం సుందర్, రత్నాకర్‌రెడ్డి, భూక్యా రాము,హేమానాయక్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ అర్బన్ జిల్లా జాయింట్ కలెక్టర్ దయానంద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి రెడ్‌క్రాస్ శాలువతో సత్కరించి, టీషర్ట్, బ్యాడ్జిలను బహూకరించారు. కార్యక్రమంలో కార్యదర్శి యం.నాగయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, ఈవీ.శ్రీనివాస్‌రావు, బొమ్మినేని పాపిరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, చెన్నమనేని జయశ్రీ,హరిప్రసాద్ పాల్గొన్నారు.

హరీష్‌రావుకు 'కుడా' చైర్మన్ శుభాకాంక్షలు



మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మర్రి యాదవరెడ్డి తదితరులు

కరీమాబాద్: భారీ నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావుకు సోమవారం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ మర్రి యాదవరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవరెడ్డితో పాటు నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్: నగరంలోని పోచమ్మమైదాన్ సెంటర్‌లో నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్, డివిజన్ అధ్యక్షుడు బొట్ల ప్రసాద్‌ల ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌ను డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాసరావులు కట్ చేశారు. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు రాజేందర్ రెడ్డి కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీసీసెల్ అర్బన్ అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్, ఖయ్యూం, కూరతోట సదానందం, రహత్‌పర్వానా, ఆదాం, గిన్నారపు రాజు, జన్ను రవి, నిశాంత్, దాసరి రాజేష్, రాందేవ్, ప్రసాద్, సువర్ణ, రాజు, గోరేమియా, వీరన్న, సుధాకర్, ప్రభావతి, పద్మ, వినోద, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్‌చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ గద్దల పద్మ



జెడ్పీ క్యాంపు కార్యాలయంలో..

కాజీపేట: హన్మకొండలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో సిబ్బందితో కలిసి చైర్‌పర్సన్ గద్దల పద్మ నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీ సీఈఓ విజయ్ గోపాల్, డిప్యూటీ సీఈఓ అనిల్‌కుమార్‌రెడ్డి, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు.

సీఎంను కలిసిన నాగుర్ల



సీఎంతో నాగుర్ల వెంకటేశ్వర్లు

వరంగల్: వరంగల్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్లు సోమవారం సీఎం కె.చంద్రశేఖర్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో పయనింపజేయాలని కోరినట్లు నాగుర్ల తెలిపారు.

గెస్ట్‌లెక్చరర్ నియామకాన్ని రద్దు చేయాలి

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో తెలుగు సబ్జెక్టు గెస్ట్‌లెక్చరర్ పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని, నియామకాన్ని రద్దుచేయాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు తుమ్మల యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిసెంబర్‌లో పోస్టును భర్తీ చేసిన నియామక కమిటీలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజీవ్, డీఈఓ నామినీగా పీజీ హెచ్‌ఎం గంప అశోక్‌కుమార్, డైట్ కళాశాల లెక్చరర్లు అమరేందర్, కేశవరావు, సూర్యనారాయణ ఉన్నారని పేర్కొన్నారు. రాజీవ్‌కు ఎంఈడీ లేదని, కమిటీలోని సభ్యుల్లో ఎవరూ తెలుగు లెక్చరర్ కాదని ఆరోపించారు. ఆ నియామకాన్ని కమిటీ తమ ఇష్టానుసారంగా చేపట్టారని ఆరోపించారు. తనకు, మరొకరికి అన్ని అర్హతలున్నా తమను ఎంపిక చేయలేదని వాపోయారు. పారదర్శకత లేని నియామకాన్ని ఉన్నతాధికారులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ-పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు ప్రారంభం



కమలాపూర్: ఈ-పాస్ ద్వారా ఎరువుల విక్రయాలు ప్రారంభిస్తున్న ఎంపీపీ

కమలాపూర్: మండల కేంద్రంలోని రైతు డిపో ఫర్టిలైజర్ షాపులో ఈ-పాస్ ద్వారా ఎరువుల విక్రయాలను ఎంపీపీ లక్ష్మణ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్) పథకం కింద ఎరువులను నేటి నుంచి ఈ-పాస్ ద్వారా విక్రయిస్తున్నామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు ఎరువుల డీలర్ల వద్దకు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మారెపల్లి నవీన్‌కుమార్, సర్పంచ్ శనిగరపు సమ్మయ్య, ఎంపీటీసీ బాలసాని రమేష్‌గౌడ్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మాజీ జెడ్పీటీసీ వలిగె సాంబరావు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూక సాంబమూర్తి, డీలర్లు హుస్సేన్‌పల్లి భిక్షపతి, గట్టు నారాయణ, ఏఈఓ వినయ్‌వర్మ, రైతులు పాల్గొన్నారు.

అవినీతిపరులను తరిమికొడుదాం

ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ జ్యోతి



సంతకం చేస్తున్న కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జ్యోతి

హన్మకొండ చౌరస్తా: లంచగొండి ఉద్యోగులను తరిమికొట్టి, అవినీతి రహిత సమాజ స్థాపన కోసం యువత ముందుకు రావాలని కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండలోని వేయిస్తంభాలగుడి వద్ద 'లంచగొండులను తరిమికొడదాం' అనే నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జ్యోతి హాజరవు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అవినీతి అంతానికి నాంది పలకాలనే కొత్త ఆశయంతో ముందుకుసాగాలని సూచించారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతిని అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. జ్వాల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ముఖ్య సలహాదారు పర్చ కోదండరామారావు, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ ఎం సదానందం, సంస్థ సభ్యులు కృష్ణమూర్తి, అన్వేష్, సాంబయ్య, రాజ్‌కుమార్, ఓంకార్, రుక్, కృష్ణ, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారులకు మార్కెట్ చైర్మన్ శుభాకాంక్షలు





సీపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న మార్కెట్ చైర్మన్

వరంగల్ సిటీ: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి పొలెపాక నిర్మల పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుతో పాటు ఎమ్మెల్యేలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, తాటికొండ రాజయ్యలను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం

వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కటకం పెంటయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యవర్గం ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయభాస్కర్, తాటికొండ రాజయ్య, మేయర్ నన్నపునేని నరేందర్, సీపీ సుధీర్‌బాబు, వరంగల్ ఏసీపీ రాయల ప్రభాకర్, మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి పి.నిర్మలను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘం డైరీ, క్యాలెండర్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ ముఖ్యప్రతినిధులు దుగ్యాల గోపాల్‌రావు, గోరంటాల యాదగిరి, కంది రవీందర్‌రెడ్డి, నాగమళ్ల పూర్ణచందర్, రాయిశెట్టి సత్యనారాయణ, గిరబోయిన రాజయ్యయాదవ్, కట్కూరి నాగభూషణం, శ్రీమన్నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతు, కూలీల కోసం సమగ్ర చట్టం రూపొందించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కాజీపేట: రైతు, కూలీలకు ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి చట్టబద్ధత కల్పించాలని రైతు, కూలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నందురి శరత్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం కాజీపేట మీడియా పాయింట్‌లో రైతు, కూలీల చట్టం ఆవశ్యకతపై ఆయన కరపత్రాలు విడుదల చేశారు. వ్యవసాయ ఆధారంగా బతుకున్న వారి సంక్షేమం కోసం ఒక ఖచ్చితమైన విధానం లేకపోవడం బాధకరమన్నారు. నిత్యం రైతు, రైతు కూలీల ఆత్మహత్యలు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, బీమా ప్రయోజనాలు వంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తోట నర్సింగరావు, పీలిప్ లాజరస్ పాల్గొన్నారు.

ఐక్య కమిటీని ఆదరించాలి

- ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి..

ఖిలా వరంగల్: బహుజన వామపక్ష ప్రజాస్వామిక ఐక్య కమిటీని ప్రజలు ఆదరించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ స్మారక భవనంలో ఒరుపటి రాజలింగం అధ్యక్షతన నిర్వహించిన అర్బన్ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలుచేయడంలో టీఆర్‌ఎస్ విఫలమైందన్నారు. పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తూ బలమైన ప్రతిపక్షం లేకుండా చేసి టీఆర్‌ఎస్ పాలనను కొనసాగిస్తోందని ఆరోపించారు. 2019 వరకు రాష్ట్రం తీవ్రమైన అప్పుల్లో కూరుకుపోతుందన్నారు. ప్రభుత్వ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేసేందుకు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక శక్తులు, కులసంఘాలు, యువజన, విద్యార్థి, మహిళలు, మేధావులు, రచయితలను ఏకం చేస్తూ 31 సంఘాలతో బహుజన వామపక్ష ప్రజాస్వామిక ఐక్య సంఘటన ఆవిర్భవించనుందన్నారు. 2018 నుంచి టీఆర్‌ఎస్ పతనం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐ జిల్లా కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్, మల్లికార్జున్, లింగయ్య, ప్రభాకర్, సాంబయ్య, మాలిబాబురావు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు /హిందీ/ఇంగ్లిష్



తెలుగు :

ఎంసీఏ:వెంకట్రామ(వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00; రాధిక (వరంగల్–0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మకొండ) 11.00, 2.00, 6.00, 9.00; శాంభవి (కాజీపేట 087025761 34),11.00, 2.00, 6.00, 9.00

(హిందీ) టైగర్ జిందాహై: జెమిని (వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఒక్క క్షణం: అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00

హలో: ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; భవాని (కాజీపేట –08702576134) ,11.00, 2.00, 6.00, 9.00; జెమినీ మయూరి (వరంగల్– 93462 18806), 12.00, 3.00, 7.00, 10.00;

జవాన్: రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00;

2 కంట్రీస్: లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45

మెడాక్స్ ఎస్–2: ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

ఏషియన్ సినిమాస్: జ్యామాంజి, ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

వైద్య సేవలు

మంగళవారం ఎంజీఎంలో ఓపీ వివరాలు



మెడిసిన్ : వి.చంద్రశేఖర్, శ్రీలత, సనత్‌కుమార్ (సీఏఎస్)
సర్జికల్ : డి.రమేష్, ఎం.వెంకన్న, బి.కుమారస్వామి
ఆర్థో : రాంకుమార్‌రెడ్డి, జైసింగ్, రవీందర్‌కుమార్
పిల్లల విభాగం : విజయ్‌కుమార్, సురేందర్, కార్తీక్‌ఆనంద్
ఈఎన్‌టీ : ప్రొఫెసర్ సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్
నెఫ్రాలజీ : ప్రవీణ్‌రెడ్డి
డెంటల్ : మల్లేశ్వర్, సుజిత్, వనిత
డెర్మటాలజీ : భాగ్యరేఖ, వసంతకుమారి
సైకియాట్రిస్టు : డాక్టర్ గౌతమ్
ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు రోగులకు అందుబాటులో ఉండి ఉచితంగా ఓపీ వైద్య సేవలు అందిస్తారు. – ఎంజీఎం

రసాయన ఎరువులను తక్కువగా వినియోగించాలి

ధర్మసాగర్: రైతులు తమ పంటలలో రసాయన ఎరువులను తక్కువగా వినియోగించాలని ధర్మసాగర్ ఎంపీపీ వల్లపురెడ్డి లక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎరువుల పంపిణీ ఈ-పాస్ మిషన్లను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీపై సరఫరా చేస్తున్న ఎరువులు సద్వినియోగమయ్యే విధంగా ప్రభుత్వం ఈ పాస్ మిషన్ల ద్వారా ఎరువులను సరఫరా చేయటం హర్షణీయమన్నారు.

త్రీడీ వాల్స్.. అదుర్స్



- వాల్‌పోస్టర్లతో ఇంటికి కొత్త అందాలు
- రెడీమేడ్ డిజైన్లపై ఆసక్తి చూపుతున్న ప్రజలు
- స్క్వేర్ ఫీట్‌కు రూ. 30 ధర


సాక్షి, వరంగల్ రూరల్: మీ ఇంటి గోడలు మామూలుగా ఉన్నాయా.. రోజు చూసి బోర్ కొట్టిందా.. అయితే ఒకసారి గమనించండి.. మార్కెట్‌లో రకరకాల మార్బుల్స్, గ్రానైట్స్‌లాగే త్రీడీ డిజిటల్ వాల్‌పేపర్స్ అందుబాటులోకి వచ్చాయండి.. చూశారంటే అస్సలే వదిలిపెట్టరు..తక్కువ ఖర్చు.. తక్కువ సమయంతో ఇంటికి నయా లుక్ తేవచ్చు..ఇంట్లో ఇంటీరియల్ డిజైన్స్‌ను పెంపొందించుకుంటూ గోడలను సరికొత్తగా ముస్తాబు చేయొచ్చు. డిజిటల్, ప్రీమియమ్ త్రీడీవాల్ పేపర్స్‌తో ఇంటిని ఇంద్రభవనంలా తీర్చిదిద్దొచ్చు.

నగరవాసుల ఆసక్తి..

నగరవాసులు త్రీడీవాల్ పేపర్స్, ప్రీమియం వాల్‌పేపర్స్‌పై ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నారు. ఒకప్పుడు ఇంటి అందాలు పెంచుకునేందుకు గ్రానైట్, మార్బుల్స్, స్టోన్స్‌పై ఆసక్తి చూపించేవారు. ప్రస్తుతం రెడీమేడ్ వాల్‌డిజైన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ ఖర్చు..తక్కువ సమయంలో కావాల్సిన లుక్‌లోకి తెచ్చుకుంటున్నారు. దీంతో పాటు ఇంటి బయటి గోడలను కొత్తగా డిజైన్ చేసుకునేందుకు స్టోన్ సేప్ పేపర్ డిజైన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. దూరం నుంచి చూస్తే అచ్చం రాళ్లలాగే ఈ డిజైన్లు ఉంటాయి. నగర ప్రజలకు అందుబాటు ధరల్లో త్రీడీ వాల్‌పేపర్స్ లభిస్తున్నాయి. వీటిని స్క్వేర్ ఫీట్‌కు రూ.30గా అమ్ముతున్నారు.

డిజైన్ ఇలా..

రకరకాల గ్రానైట్స్, మార్బుల్స్ అందుబాటులో ఉన్నట్లే ప్రస్తుతం మార్కెట్‌లో త్రీడి లుక్ డిజిటల్ వాల్‌పేపర్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఇంట్లో అందమైన డిజిటల్ డిజైన్స్‌ను గోడలకు అతికించుకుంటే సరికొత్త రూపం వస్తుంది. ఇరుకుగా ఉన్న హాల్ అయినా ఇలాంటి వాల్‌పేపర్స్‌ను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్తలుక్ వచ్చేస్తుంది.



కస్టమైజ్డ్ పేపర్స్

కస్టమైజ్డ్ పేపర్స్ సైతం అందుబాటులోకి వచ్చాయి. ఇదివరకు అన్నీ ఒకేవిధంగా రోల్‌లు వచ్చేవి. ఇప్పుడు పీస్‌ల మాదిరిగా వస్తున్నాయి. వినియోగదారులకు ఎంత సైజ్‌లో, ఏ మోడల్ కావాలంటే దానిని ఆర్డర్ తీసుకొని అందిస్తున్నారు. కస్టమర్‌లకు క్యాట్‌లాగ్‌లు చూపించి ఆర్డర్లను బుక్ చేసుకుంటున్నారు.

ఎంత సైజ్ కావాలంటే అంత సైజ్‌లో..



వినియోగదారుకలకు ఎంత సైజ్‌లో కావాలంటే అంత సైజ్‌లో త్రీడీవాల్ పోస్టర్లు అందుబాటులో ఉన్నాయి. త్రీడీవాల్ పేపర్స్‌తో ఇంటికి మంచి లుక్ వస్తుంది. నూతన గృహాన్ని నిర్మించుకున్న వారు ప్రత్యేకంగా ఆర్డర్లు ఇచ్చి తెప్పించుకుంటున్నారు. ఒకప్పటికంటే ఇప్పుడు కొత్తకొత్త మోడల్స్ అందుబాటులోకి వచ్చాయి.

-కృష్ణ, క్రియేటివ్ ఇంటీరియల్స్, హన్మకొండ

- చిన్నారులు లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదుకు పోస్కో ఈ- బాక్స్
- జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

ఒక్క క్లిక్ చాలు..



కాజీపేట: అభం, శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదు చేసేందుకు బాధితులు భయపడుతున్నట్లు ఓ సర్వే ద్వారా జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం గుర్తించింది. బాధిత కుటుంబాలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు ఓ ఆన్‌లైన్ ఫిర్యాదు బాక్స్‌ను ఏర్పాటు చేసింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి వాస్తవికతను బహిర్గతం చేయడం కోసం ఉద్దేశించిన పోస్కో ఈ–బాక్స్ వివరాలు తెలుసుకుందాం..


పోస్కో ఈ-బాక్స్ అంటే ..

- లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిందే ఈ–బాక్స్.
- ఇది నేషనల్ కమిషన్ ఆన్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో పని చేస్తుంది.
- పోస్కో చట్టం కింద నేరస్తులకు సకాలంలో శిక్షలు పడేలా సంస్థ వ్యవహరిస్తుంది.
- ఫిర్యాదులను గోప్యంగా విచారణ చేస్తారు.
- యానిమేషన్ చిత్రం గల విండో పేజీకి నావిగేట్ ద్వారా ఒక క్లిక్‌తో ఫిర్యాదు చేయవచ్చు.
- ఫిర్యాదులను నమోదు చేసుకుని ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి బాలలకు న్యాయం చేస్తుంది.
- 16 ఏళ్లలోపు వారంతా బాలలుగా పేర్కొంది.

ఫిర్యాదు చేద్దామిలా...

నేషనల్ కమిషన్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ అధికారిక వెబ్‌సైట్ లాగిన్ అవ్వాలి. www.ncpcr.gov.in ఈ సైట్‌లో లాగిన్ అయిన తర్వాత ముఖ చిత్రం కింది భాగంలో పోస్కో ఈ–బాక్స్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయగానే ఫిర్యాదు ఎలా చేయాలో ఓ వీడియో ప్రదర్శితమవుతుంది. ఆ విండో కింది భాగంలో ఉన్న ప్రెస్ హియర్‌ను క్లిక్ చేయగానే ఫిర్యాదు చిత్ర రూపాలు ఆరు కనిపిస్తాయి. వాటిపై క్లిక్ చేసి ఆ కింది భాగంలో పేరు, ఫోన్ నంబర్, ఉంటే ఈమెయిల్ ఐడీ పేర్కొనాలి. ఈ ఫిర్యాదు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు వెళ్తుంది. విచారణ గోప్యంగా చేస్తారు. విచారణలో వేధింపులు నిజమని నిర్ధారణ అయితే నిందితులకు శిక్షపడేలా ఆదేశాలు జారీ చేస్తారు.

పోస్కో ఈ–బాక్స్ లోగో



రహస్య విచారణ వ్యవస్థకు శ్రీకారం..

బాలలపై లైంగిక వేధింపులు జరిగితే కొంతమంది మాత్రమే కొన్నింటి పైనే ఫిర్యాదు చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యుడో లేదా దగ్గరి బంధువు, పరిచయం ఉన్న వ్యక్తి ద్వారా బాలలు లైంగిక వేధింపుల బారిన పడినప్పుడు చాలా సందర్భాల్లో ఫిర్యాదులు చేయడం లేదు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 2012 సంవత్సరంలో ఓ రహస్య విచారణ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ కల్పించేందుకు పోస్కో ఈ–బాక్స్‌ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించింది.

బాధితుల వివరాలు గోప్యం..

చిన్నారులపై లైంగిక వేధింపులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడానికి ఎక్కువగా ప్రయత్నిస్తున్నాం. మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాల నుంచి ఎక్కువగా ఇటువంటి ఫిర్యాదులు వస్తున్నాయి. బాధితలకు పోస్కో చట్టంలో రక్షణ, ప్రభుత్వ చేయూత, విద్య, వృత్తి విద్యాల్లో శిక్షణ, సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ వంటి చర్యలను విస్తృతంగా చేపడుతున్నాం. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- డాక్టర్ కె.అనితారెడ్డి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్



ఓపీలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు





జనరల్ సేవలు ఇలా..

ప్రస్తుతం జీఎంహెచ్ ఆవరణలో గల వెల్‌నెస్ సెంటర్‌లో మూడు విభాగాల్లో వై ద్య సేవలు (ఔట్ పేషంట్) అందిస్తున్నారు. అందులో జనరల్ విభాగంలో నలుగురు వైద్యులు, దంత విభాగంలో నలుగురు వైద్యులు, ఫిజియో థెరపీలో మరో ఇద్దరు వైద్యులు రోగులకు వై ద్య సేవలు అందిస్తున్నారు. మూడు విభాగాల్లో 10మంది వైద్యులు ఉదయం 9 నుం చి సాయంత్రం 5 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉంటున్నారు.

వరంలా వెల్‌నెస్ సెంటర్

- ఆరు విభాగాల్లో పది మంది వైద్యుల సేవలు
- త్వరలో మరో మూడు విభాగాల సేవలు అందుబాటులోకి..
- ప్రతి రోజు దాదాపు 300 మందికి వైద్య పరీక్షలు

ఆల్ ఈజ్ వెల్

హన్మకొండ చౌరస్తా: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, పెన్షనర్ల సంక్షేమం కోసం వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎంప్లాయీస్ హెల్త్‌కార్డు(ఈహెచ్‌ఎస్), జర్నలిస్టు హెల్త్‌కార్డు (జేహెచ్‌ఎస్)ల ద్వారా అధునాతన వైద్య పరికరాలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని లబ్ధిదారులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తున్నారు. ఆయా వర్గాలకు అందిస్తున్న వైద్య సేవలపై ఉద్యోగులు, పెన్షనర్లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ప్రారంభమై అనతికాలంలో ఉద్యోగుల, జర్నలిస్టుల ఆదరణ పొందుతున్న వెల్‌నెస్ సెంటర్ నిర్వహణ తీరుపై 'సాక్షి'ప్రత్యేక కథనం..

త్వరలో ఆప్తాల్మిక్ సేవలు

వెల్‌నెస్ సెంటర్‌లో త్వరలో ఆప్తాల్మిక్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈజేహెచ్‌ఎస్ సీఈఓ డాక్టర్ కె.పద్మ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సుముఖత చూపినట్లు ఇన్‌చార్జి సురేష్ తెలిపారు. వీలైనంత త్వరంలో గైనిక్, ఈఎన్‌టీ సేవలను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.

సుమారు 25వేల మందికి సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 14 వేల మంది ఉపాధ్యాయులు, వివిధ శాఖల్లో పనిచేస్తున్న దాదాపు మరో 5వేల మంది ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, జర్నలిస్టులు మరో 6వేల వరకు ఉన్నట్లు అంచనా. హెల్త్ కార్డుల ద్వారా ఆయా వర్గాలు రూ.10లక్షల వరకు వైద్య సేవలను ఉచితంగా పొందే వెసులుబాటు కల్పించింది.



వైద్య పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న దృశ్యం

ప్రత్యేక రోజుల్లో ఆర్థో, గుండె, న్యూరో సేవలు

అతిముఖ్యమైన గుండె, ఆర్థో సేవలు ఇలా ఉన్నాయి. ఆర్థో డాక్టర్ మంగళవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 1 గంటల నుంచి 4గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. గుండె వైద్య నిపుణులు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సేవలను అందిస్తుండగా, న్యూరో డాక్టర్ ప్రతి శుక్రవారం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉద్యోగులకు, రిటైర్డ్‌పర్సన్స్, జర్నలిస్టులకు అందుబాటులో ఉంటున్నారు.



రోగికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

జిల్లా	ఉద్యోగులు	పెన్షనర్లు	మొత్తం
వరంగల్ అర్బన్	13587	18409	31996
వరంగల్ రూరల్	5357	2356	7713
జనగామ	4484	1856	6340
భూపాలపల్లి	6554	1450	8004
మహబూబాబాద్	6769	2008	8777

వీరితో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల మంది జర్నలిస్టులు వెల్‌నెస్ సేవలను అందుకోనున్నారు.



వెల్‌నెస్ సెంటర్‌లోని ఫార్మసీ

అత్యాధునిక ల్యాబ్ పరికరాలు

ఔట్‌పేషంట్ వైద్య సేవల్లో భాగంగా రోగులకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించేందుకు వెల్‌నెస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. డెంగీ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులతో పాటు డయాబెటిక్, థైరాయిడ్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసేందుకు ల్యాబ్‌ను తీర్చిదిద్దారు. వీటితో పాటు ఎక్స్‌రే, ఈసీజీ సేవలు ఉన్నాయి. త్వరలో టుడీ ఈకో, అల్ట్రాసౌండ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి సురేష్ తెలిపారు.



అత్యాధునిక పరికరాలతో ల్యాబ్

మోకాళ్ల నొప్పులుంటే వచ్చాను



కొద్ది రోజులుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నాను. వారం రోజుల క్రితం వచ్చి ఓపీ చూపెట్టుకుంటే మందులు ఇచ్చారు. అవి అయిపోవడంతో మళ్లీ చూపెట్టుకుందామని వచ్చాను. డాక్టర్లు చాలా చక్కగా ఓపికతో చూస్తున్నారు. వారు రాసిచ్చిన మందులు బాగా పని చేశాయి. అందుకే మళ్లీ తీసుకుందామని వచ్చాను. వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం.

- శ్యాంసుందర్, రిటైర్డ్ ఉద్యోగి, రామన్నపేట

షుగర్ పరీక్షలు చేసుకుందామని..



నా కొడుకు పంతులు నౌకరి చేస్తాడు. మా ఊరి డాక్టర్ షుగర్ ఉందని చెబితే చూపెట్టుకుందామని వచ్చాను. పరీక్షలు చేసేందుకు రక్తం తీసుకున్నారు. రిపోర్టు వచ్చాక మందులు రాసిస్తామని డాక్టర్ చెప్పాడు. ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచిగా ఉంది.

- చిలుకమ్మ, బొడ్లాడ, తొర్రూరు